# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



శనివారం 16, డిసెంబర్ 2023 16 పేజీలు


## వరహావతారంలో భక్తులను కరుణించిన భద్రాద్రి రామయ్య

-పరవశింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు
-నేడు నరసింహావతారంలో దర్శనమివ్వనున్న రాముడు



2వ పేజీలో...



16 లో..

# మంత్రి తుమ్మల బాధ్యతల స్వీకరణ

రాష్ట్రంలో ఐదు పామాయిల్ పరిశ్రమల స్థాపనపై తుమ్మల తొలి సంతకం

110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించేలా రెండో సంతకం

సహకార వ్యవస్థను పూర్తిగా కంప్యూటరీకరణ చేసేందుకు మూడో సంతకం

సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మల నాగేశ్వరరావు



# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలి

కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులకు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఆదేశాలు

ఖమ్మం, డిసెంబర్ 15, ప్రభాతవార్త ః

ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, వాకాటి కరుణ తెలిపారు. తొలిమెట్టు, ఉన్నతి,లక్ష్య కార్యక్రమాల అమలు పై శుక్రవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ దేవసేన, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి జూమ్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

9వ పేజీలో...



2 లో..

# ఆరుగాలం కష్టం నీటిపాలు

రైతులపై 'మిచౌంగ్' ప్రభావం

కొత్తగూడెం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:

"హమ్మయ్య ఇంకేముంది... పంట చేతికొచ్చేస్తుంది... పెట్టిన పెట్టుబడులు కూడా వస్తాయి... గత ఏడాది కంటే ఈ ఏడాది ఆశించిన స్థాయిలో పంట ఉంది... మంచిగా దిగుబడి కూడా వచ్చేలా కనిపిస్తుంది... ఇంకో రెండుమూడు రోజుల్లో వరి కోతలు మొదలు పెడదాం... పత్తి తీయిద్దాం.. మిర్చి కోతలు చేయిద్దాం.. లేదా మొక్కజొన్న కోత మొదలు పెడదామని అనుకున్న అన్నదాతలకు చేదు అనుభవమే ఎదురవుతోంది..." వారు ఊహించని రీతిగా వారి ఊహలకు అందని విధంగా అకాల వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. వారి ఆశలపై నీళ్ల చల్లినట్లుగా ఇటీవల కురిసిన 'మిచౌంగ్' తుఫాన్ ప్రభావంతో భద్రాద్రి జిల్లాలోని రైతులు ఇంకా

ప్రతీ ఏటా ఇదే తంతు

ఆరుగాలం కష్టించినా అంతా నీటిమయమే

చేతికందే సమయంలో ఏదో ఒక ఇబ్బంది

కోలుకోలేకపోతున్న అన్నదాతలు

ప్రభుత్వం ఆదుకోవాలంటూ వేడుకోలు

పంట నష్ట పరిహారం కోసం

# 22న భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

సీపీఐ(మావోయిస్టు) కార్యదర్శి ఆజాద్ పేరిట లేఖ విడుదల

చర్ల, ప్రభాతవార్త :

ఈ నెల 22న తలపెట్టిన భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని భద్రాద్రికొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ శుక్రవారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు.





ఎదురు కాల్పుల్లో నక్సలైట్ హతం

2 లో..



8వ పేజీలో...

## వరాహా వతారంలో పర్ణశాల రామయ్య



# ర్యాగింగ్ దుష్ట సంప్రదాయం

- పాల్వంచ డీఎస్పీ వెంకటేష్

# ఆరుగాలం కష్టం నీటిపాలు

(మొదటి పేజీ తరువాయి..)

కోలుకోలేకపోతున్నారు. ఇది ఇప్పటి నుంచి ప్రతీ ఏడాది ఏదో ఒక సమయంలో సరిగ్గా పంట చేతికొస్తుందన్న టైంలో ఇలానే తుఫాన్ కారణంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. వరి కోతలు కోసిన రైతులు పొలాల్లో మోకాళ్ల లోతులో నీళ్ల చేరడంతో వరి పనలు తేలి, బాగా నానడంతో మొలకలు వస్తాయని, తడిసిన ధాన్యంకు మద్దతు ధర రాదని, పంట చేతికి రాకుండానే నీటిపాలైపోయిందని మనోవేదనకు గురవుతున్నారు. పంట చేతికొచ్చినా కానీ మధ్య దళారులు వచ్చి పంటను తక్కువ ధరకు దండుకుంటున్నారని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరను కల్పిస్తే కొంతైనా ఊరట కలుగుతుందని చెప్తున్నారు.

**– కోలుకోలేకపోతున్న అన్నదాతలు**

నిన్న మొన్నటి వరకు మంచిగా ... కనులవిందుగా కనిపించిన పంట పొలాలు ఇప్పుడు కళాహీనంగా, అందవికారంగా కనిపిస్తున్నాయని రైతులు చెప్తున్నారు. పత్తిచేలల్లో ఉన్న పత్తి మొత్తం నేలరాలిపోయి వర్షానికి నానిపోయి మొలకెత్తుతున్నాయి. చెట్లకు ఉన్న పత్తి మొత్తం గట్టిగా అయిపోయి ఎంత తీసినా రావడం లేదని, దీంతో కూలీలు ఎక్కువై రైతులపై మరింత ఆర్థిక భారం పడుతోంది. అదే విధంగా మిర్చి తోటలకు కూడా ఈ వర్షానికి నేలకొరిగి పోయాయి. చెట్లకు ఉన్న మిర్చికాయలు తెగిపడ్డాయి. ఇటు చేతికి రాకుండా... అటు చెట్లకు ఉండకుండా పడిపోయి అంతా కుళ్లిపోయాయి. వరి పంటలైతే చెప్పనక్కరలేదు. కోతకొచ్చిన వరి కోతలు కోసే లోపే మొత్తం నేలమట్టమైంది. వరి మొత్తం పడిపోవడంతో కోసేందుకుఎటూ వీలు కాకుండా అయిపోయిందని అన్నదాతలు చెప్తున్నారు. యంత్రాల ద్వారా కోతలు కోయించాలన్నా, కూలీలతో కోయించాలన్నా ఖర్చు ఎక్కువ అవుతుందంటూ చెప్తున్నారు. ఇక కూరగాయల పంటల గురించి చెప్పనక్కరలేదు. టమాటలు, బెండకాయలు, వంకాయలు, దోసకాయలు, సొరపాకలు, బీరకాయలు ఇలా అన్ని రకాల పంటలపై కూడా తుఫాన్ ప్రభావం బాగానే పడిందని చెప్పాలి. అందుకే స్థానికంగా ఈ పంటలు మనకు దొరికితే ధరలు కూడా తక్కువగానే ఉండేదని, కానీ ఇప్పుడు కిలో వంకాయలు, బెండకాయలు, చిక్కుడు కాయలు వంద రూపాయల చొప్పున పలుకుతుండటంతో సామాన్య ప్రజలు కొనాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

**– ప్రభుత్వం ఆదుకోవాలంటూ వేడుకోలు...**

రైతులకు చేతికొచ్చే పంట రెండు మూడేళ్ల నుంచి నష్టం జరుగుతోంది...రైతులు కోలుకోలేక పోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న వరికి క్వింటాకు అధనంగా రూ. 500 బోనస్ తక్షణమే అమలు చేయాలి. మార్కెటింగ్ దళారీ వ్యవస్థను నిర్మూలించాలి. స్వచ్ఛందంగా కొనుగోలు చేసే వెసలుబాటు కల్పించాలి. నష్టపోయే రైతులను రక్షించాలి. మూడేళ్లుగా పత్తి, మిర్చి, వరి రైతులు కోలుకోలేకపోతున్నారు. తీరా పంట కోసే సమయానికే తుఫాన్ ఎఫెక్ట్ పడుతోంది. కూరగాయల రైతులు కోలుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇలాంటి గత్యంతరం దాపురించింది. అధునాతనమైన రైతు పద్ధతులను అవలంభించి చైన్ నెట్‌లు, పాలీహౌస్‌లు రైతులకు ఇవ్వడం వల్ల తుఫాన్లను తట్టుకొని కూరగాయలు పండించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వాతావరణం అనుకూలించక రైతులు



కుదేలవుతున్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటే ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. రైతులకు కూడా ఆరుతడి పంటలతో పాటు కూరగాయలు, పామాయిల్ సాగుపై అవగాహన కల్పించడం ద్వారా కూడా మరింతగా ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుంది.

**– పత్తి పంటకు మంచి గిట్టుబాటు ధర ఇవ్వాలి: లకావత్ రమేష్, రైతు, సుజాతనగర్**

మిచౌంగ్ తుఫాన్ వల్ల పత్తి పంటకు చాలా నష్టం జరిగింది. నాకు రెండెకరాల పొలం ఉంది. వర్షానికి పత్తి పూర్తిగా తడిసిపోయింది. ఆ తర్వాత వారం రోజుల పాటు ఆరనిచ్చిన తర్వాత పత్తి తీయించాం. కానీ అనుకున్నంతగా దిగుబడి రాలేదు. చాలా వరకు పత్తి రాలిపోయి మొలకలు కూడా వచ్చాయి. వర్షానికి ముందు రెండెకరాల్లో 20 నుంచి 30 వరకు కూలీలు అయితే ఇప్పుడు మాత్రం 50 కూలీలు వరకు అయ్యాయి. పత్తి కూడా చాలా గట్టిగా వస్తోంది. రంగు మారిపోయింది. దళారులు రేటు కూడా తగ్గించారు. ఏం చేయాలో తెలియడం లేదు. పత్తి పంటకు కూడా ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి. లేకపోతే మంచి గిట్టుబాటు ధర క్వింటాకు రూ.7500 చెల్లించాలి. అప్పుడే పత్తి రైతులు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటారు.



**– కూరగాయల పంటలు కూడా దెబ్బతిన్నాయి : రాధ, మహిళా రైతు, సుజాతనగర్**



తుఫాన్ ప్రభావం కేవలం రైతులకే కాదు కూలీలపై కూడా బాగానే పడింది. వర్షం వరుసగా మూడు రోజులు కురియడంతో పాటు మరో వారం రోజుల పాటు కూలీలు ఇంటి వద్దనే ఉండాల్సి వచ్చింది. వర్షం కారణంగా వ్యవసాయ పనులు పూర్తిగా నిలిచిపోవడంతో వారు కూడా చాలా ఇబ్బందులు పడ్డారు. పత్తి, వరి, మిర్చి, మొక్కజొన్న పంటలతో పాటు కూరగాయలపై కూడా వర్షం ఎఫెక్ట్ బాగానే ఉంది. ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. బీరకాయలు, కాకర తీగెలు కాలిపోయినట్లు అయిపోయాయి. టమాటలపై మచ్చలు ఏర్పడ్డాయి. ఇంకా వంకాయలు, బెండకాయల దిగుబడి కూడా తగ్గింది. చాలా వరకు నష్టమే జరిగింది. ప్రభుత్వం వరి, మిర్చి, పత్తి రైతులతో పాటు కూరగాయల రైతులను కూడా ఆదుకోవాలి. నష్టపరిహారం వెంటనే చెల్లించాలి.

## డిశంబర్ 22న భారత్‌బంద్‌ను విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి..)

ఝార్ఖండ్ – బీహార్ సహా దేశ వ్యాపితంగా పోరాడుతున్న ప్రజలకు అండగా నిలుస్తూ తమ సంఘీభావ ఉద్యమాలు నిర్మించాల్సిందిగా కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావీ, మహిళా సంఘాలకు శక్తులకు పిలుపునిచ్చారు. ఝార్ఖండ్ – బీహార్ విప్లవోద్యమంపై కొనసాగుతున్న ప్రభుత్వ భద్రత బలగాలను దాడులను ఖండిస్తూ ఆ ప్రజలకు అండగా నిలబడుతూ డిశంబర్ 16 నుండి 22 వరకు ప్రచార, ఆందోళనా వారాన్ని పాటించాలని, డిశంబర్ 22న భారత్ బంద్ పాటించాలని ఆ లేఖలో పేర్కొన్నారు.

## ఎదురుకాల్పుల్లో నక్సలైట్ హతం

**చర్ల, ప్రభాతవార్త :**



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా బ్లాక్ బైరామ్‌ఘడ్ పమ్మర గ్రామ అటవీ ప్రాంతం పోలీసులు నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్‌లో మావోయిస్టులు తారసపడగా ఎదురుకాల్పులు జరిపారు. కాల్పుల అనంతరం సంఘటన ప్రదేశాన్ని పోలీసులు పరిశీలించగా చైతు అలియన్ హిద్మా మడ్కం అనే నక్సలైట్ మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుడు ఏసీఎం మలాజ్‌ఖండ్ దళంకు చెందిన వాడిగా గుర్తించారు. ఇతని వద్ద నుండి 315 బోర్ రిఫిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇతని తలపై మధ్యప్రదేశ్ రాష్ట్రంలో రూ.3లక్షలు, ఛత్తీస్‌ఘడ్‌లో రూ.5లక్షలు, మహారాష్ట్రలో రూ.6లక్షలు మొత్తం రూ.14లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడించారు. మృతుడిపై మధ్యప్రదేశ్‌లో 2 నేరాలు (హత్య, హత్యాయత్నం), ఇతర రాష్ట్రాల నుండి నేర రికార్డులు ఉన్నట్లు అంచనా వేశారు. కాగా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఇరువురు మావోయిస్టు కొరియర్లు అరెస్టు

**చర్ల, ప్రభాతవార్త :**

చర్ల మండలంలోని దానవాయిపేట గ్రామశివారులో బురుగుపాడు వెళ్ళే దారిలో చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ కొత్తగూడెం సిబ్బంది సంయుక్తంగా వాహనాలు నిర్వహించగా అనుమానస్పదంగా కనిపించిన ఇద్దరిని పట్టుకుని విచారించగా మావోయిస్టు కొరియర్‌లుగా తేలిందని చర్ల సీఐ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారిని విచారించగా చర్ల మండలం బూరుగుపాడు గ్రామానికి చెందిన సోడి దీపక్, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పామేడు గ్రామానికి చెందిన కుంజం ఇడుమగా గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## వరహావతారంలో భక్తులను కరుణించిన భద్రాద్రి రామయ్య

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో బుధవారం ప్రారంభమైన అధ్యయనోత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీసీతారామచంద్రమూర్తి శుక్రవారం దశవతారాలలోని మూడవ అవతారమైన వరహావతారంలో భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. రామయ్యను మొదటగా అర్చకస్వాములు వరహావతారంలో అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ప్రత్యేక పూజల అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారి పల్లకీ ముందు దేవస్థాన అధికారులు కొబ్బరికాయపై హారతి కర్పూరం పెట్టి హారతి ఇచ్చి కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. అదేవిధంగా భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు పట్టి, పుష్పఫలాలు నివేదించి కొబ్బరి



కాయలు కొట్టి నీరాజనం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు పొడిచేటి రామభద్రాచార్యులు శ్రీస్వామి వారి వరహావతార విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా రామభద్రాచార్యులు ప్రసంగిస్తూ .. ప్రజాసృష్టి చేద్దామనుకున్న స్వయంభువుని, బ్రహ్మదుల మొర విన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని పైకి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన లోక కంటకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని సంహరించి భూమిని రక్షించాడు. రాహుగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని చూడడం వలన ఆ బాధల నుండి విముక్తులవుతారని భక్తులకు వివరించారు. వరాహావతారంలో ఉన్న స్వామి వారిని అనేక మంది భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు భవాని రామకృష్ణ, సాయిబాబా, వెంకటేశ్వర్లు, నిరంజన్‌లు తదితరులు పాల్గొన్నారు. శ్రీస్వామి వారు శనివారం నరసింహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**–పరవశింపజేసిన చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో బుధవారం నుండి జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలల్లో భాగంగా పలు భక్తబృందాలు తమ కళాపోషణతో భక్తులను తన్మయత్వంతో పరవశింపజేస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం మిథిలా స్టేడియంలో 2 గంటల నుండి 4 గంటల వరకు విజయవాడకు చెందిన జీ.జే.సుధాకర్ సీతా కళ్యాణ – హరికథ వినిపించారు. ఈ హరికథ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పాల్గొని ఆలకించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు జగ్గయ్యపేటకు చెందిన సత్య కూచిపూడి డ్యాన్స్ అకాడమీ వారి కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. 6 గంటల నుండి 6.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన సీ.హెచ్.మాధవి సంగీత కచేరి భక్తులను మంత్రముగ్ధులను చేసింది. 6.30 గంటల నుండి 7 గంటల వరకు కరీంనగర్‌కు చెందిన వి.స్వప్నకుమారి నృత్య ప్రదర్శన, 7 గంటల నుండి 7.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన షేక్ ఇమ్‌దాద్ ఆధ్వర్యంలో చేసిన సంగీతం, 7.30 గంటల నుండి 8 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన పీ.సీ.సత్యం ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన, 8 గంటల నుండి 8.30 గంటల వరకు ఖమ్మంకు చెందిన జీ.పార్వతి ఆధ్వర్యంలో స్వరార్చన, 8.30 గంటల నుండి 9 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన సాయిలక్ష్మి బృందం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను తన్మయత్వంతో పరవశింపజేశాయి.

**–నరసింహావతారం విశిష్టత**

తన ప్రియభక్తుడైన ప్రహ్లాదుని అనేక బాధలకు గురి చేస్తున్న హిరణ్యకశిపుడు అనే రాక్షసుని సంహరించడానికై నారాయణుడు నరసింహావతారాన్ని ధరించాడు. ఈ అవతారము నిడివి స్వల్పకాలికమైనా .. భగవానుని సర్వవ్యాపకతను తెలియచేస్తుంది. భూత గ్రహ బాధలు, కుజగ్రహ బాధలు ఉన్న వారు ఈ అవతారాన్ని పూజించడం వలన వాటి నుండి విముక్తిని పొందుతారని వేదపండితుల ఉవాచ.

# పేదల గుడిసెలు తొలగిస్తే పోరాటం ఆగదు

**-సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల**

*మహబూబాబాద్‌నెట్‌వర్క్ సెంటర్,డిసెంబర్15,(ప్రభాతవార్త)*

పేదల గుడిసెలు తొలగిస్తే మా పోరాటం ఆగదని పేదలకు ఇళ్లు, ఇంటిస్థలాలు దక్కేవరకు పోరాటం కొనసాగుతూనే ఉంటుందని సిపిఎం పార్టీ కేంద్రకమిటీ నాయకులు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం పేదలు వేసుకున్న గుడిసెలను భూపోరాట కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్ అధ్యక్షతన జరిగిన



సమావేశంలో వారు మాట్లాడుతూ సర్వేనంబర్ 255/1లో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను పోలీస్, రెవెన్యూ, ఫారెస్ట్, మున్సి పాలిటి అధికారులు ముకుమ్మడిగా దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా పేదల పట్ల అధికారుల తీరు మారలేదన్నారు. చిత్తశుద్ది ఉంటే అక్రమదారులు ఆక్రమించిన ప్రభుత్వభూమిని స్వాదీనం చేసుకోని ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలన్నారు.గుడిసెలు తొలగించి కేసులు పెట్టినంతమాత్రాన మా పోరాటం ఆగదని ప్రజలకు భూమి దక్కేవరకు ఎర్రజెండ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు, గునిగంటి రాజన్న, అలువాల వీరన్న, బానోత్ వెంకన్న, బూర్గుల లక్ష్మణ్, గుడిసెవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేను హీరోని కాదులో పాల్గొన్న ప్రణయ్ జైన్

*గార్ల, డిసెంబర్15 (ప్రభాతవార్త):*

హైదరాబాద్ మియాపూర్‌లోని వివిఎస్ఆర్ విజ్ఞాన్ జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన కళాశాల టెక్నికల్ ఫెస్ట్‌లో భాగంగా ఏర్పాటు చేసి కార్యక్రమంలో గార్లవాసి సోషలైజ్డ్ సొసైటీ సర్వెంట్ ప్రతినిధి గోదా ప్రణయ్‌జైన్ కార్యక్రమానికి అతిధిగా పాల్గొని సమాజం గూర్చి, విలువల గూర్చి తగు సూచనలతో మాట్లాడి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు తాను సమాజంలో చేస్తున్న సామాజిక సేవ, కృషిని గుర్తించి కళాశాల యాజమాన్యం వారు నిర్వహించిన నేను హీరోనికాదు కార్యక్రమానికి వ్యక్త అతిధిగా ఆహ్వానించారని తెలిపారు. యువతరానికి సమాజం పట్ల మనం నేర్చుకోవాల్సి న విధివిధానాలు, నడుచుకోవాల్సి న నడవడి, భవిష్యత్ తరాలకు మనము ఎలా ఉపయోగ పడాలో తదితర అంశాలను,



అనుభవాలను కళాశాల యువతి, యువకులతో పంచుకోవడం జరిగిందన్నారు. అనంతరం కళాశాల యాజమాన్యం ప్రణయ్‌జైన్ పూలమాలలు, శాలువాలతో సత్కరించి మెమొంటో అందించారు.

## తపాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

*గార్ల, డిసెంబర్15 (ప్రభాతవార్త):*

తపాల ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను కేంద్రప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాళోత్ శాంతికుమార్, భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. తపాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ బ్యాంకు సేవక్స్, ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక పోస్టల్ కార్యాలయం ఆవరణంలో తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారానికి నాల్గవ రోజుకు చేరుకుంది. ఈశిబిరాన్ని మండలపార్టీ ఆద్వర్యంలో సందర్శించి సంఘీబావంతో సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు పోస్టల్ ఉద్యోగుల పనివేళలు 8గంటలగా నిర్ణయించి, పెన్షన్, కమలేష్ చంద్ర కమిటి సిఫారస్‌లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. . డిపార్టుమెంటు సిబ్బందితో సమానంగా జిడిఎస్ లకు గ్రాట్యువిటి పెంచాలని, జీడిఎస్ కుటుంబ సభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలని, ఐసిటి డివైజ్‌లను ఉపసంహరించి ల్యాప్‌టాప్‌లు, ప్రింటర్స్, బ్రాడ్‌బాండ్ నెట్‌వర్క్‌లు బ్రాంచి పోస్ట్‌ఫీసులకు కల్పించాలన్నారు. 12, 24, 36, సంవత్సరాలు పూర్తిచేసిన వారికి ఆర్థిక ఉన్నతి కల్పించాలని



వారు డిమాండ్ చేశారు. గ్రూప్ ఇన్సూరెన్స్ 50వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ గిరిజన సంఘం నాయకులు భూక్య పూల్‌సింగ్, లకావత్ శ్రీనునాయక్, వీరన్న, తదితరులున్నారు. నిరవధిక సమ్మెలో జిడిఎస్‌లు జమీలా, అనూష్, అరుణ్, చంద్రశేఖర్, ప్రవీణ్‌కుమార్, తదితరులున్నారు.

# పోలీస్ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

*గార్ల, డిసెంబర్15 (ప్రభాతవార్త):*

వరంగల్‌లో పోలీస్ అదనపు ఎస్పిగా విధులు నిర్వర్తిస్తున్న రాగ్యా నాయక్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల పరిధి అంజనాపురం గ్రామానికి చెందిన యువతి తేజావత్ శృతిబాయ్ తల్లిదండ్రులతో కలిసి శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆవేదనతో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు రాగ్యానాయక్ పెద్దకుమారుడు శంకర్‌తో గత మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, తన భర్త శంకర్ కొద్దిరోజులు తనతో కాపురం చేసి తదుపరి నుండి తనభర్త లండన్‌వెళ్లాలని 50లక్షలు అదనపు కట్నం తేవాలని వేదింపులు, భీదగించుకోవడం



మొదలుపెట్టారని తెలిపింది. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీలు చేయడం జరిగిందని, అయినా అదేపనిగా వేదింపులకు గురిచేస్తు మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకునేలా కుట్రలు పన్నారని ఆమె ఆరోపించారు. గృహనిర్బంధం, వేధింపులకు గురిచేస్తుండగా మహబూబాబాద్ పట్టణ పోలీస్ అధికారుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసినా మార్పు రాకపోవే సరికే గార్ల పోలీస్‌స్టేషన్‌లో ఈనెల6న ఫిర్యాదు చేయడం జరిగిందని పెర్కొన్నారు. వీటన్నింటికి కారణం నాభర్త శంకర్ తండ్రి రాగ్యానాయక్ అని ఒకపోలీస్ అధికారి అయిఉండి న్యాయం చేయాల్సింది పోయి కుట్రలకు పాల్పడి అన్యాయంనకు పాల్పడుతున్న అధికారిపై చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా ఆమె సంబంధిత అధికారులను కోరారు. శృతి తల్లిదండ్రులు చిలకబాబు, రూపాబాయి, ఆమె వెంట ఉన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

*తరిగొప్పుల, డిసెంబరు 15 (ప్రభాతవార్త) :*

తెలుగు జాతికోసం ప్రత్యేక రాష్ట్రం ఇవ్వాలంటూ ఆమరణ నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలనే ఫణంగా పెట్టి తెలుగు ప్రజలు సగర్వంగా తలెత్తుకు తిరిగేలా ప్రత్యేక రాష్ట్రం సాధించిన అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. వైశ్యసంగం మండలశాఖ అధ్యక్షుడు జీడిగం భిక్షపతి, కోశాధికారి శివశంకర్, గ్రామశాఖ అధ్యక్షుడు బెజగం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, జిడిగం సుధాకర్, శ్రీనివాస్, టి.శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో చోరీ

**-హుండిలోని రూ.50వేలు నగదు మాయం**



*నేలకొండపల్లి, డిసెంబర్ 15 (ప్రభాతవార్త):*

కొత్తకొత్తూరు గ్రామం లోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు శుక్రవారం తెల్లవారు జామున ఒక వ్యక్తి గుడి తలుపు తాళ్ళం పగులగొట్టి హుండిలోని నగదు దోచుకుపోయాడు. దాదాపు రూ.50వేలు చోరీ జరిగినట్లు అనుమానిస్తున్నారు. దొంగతనం జరిగిన తీరు అంతా దేవాలయంలోని సిసికెమేరాలో చిత్రీకరించబడింది. గత ఏడాది ఇదే దేవాలయంలోని హుండీని దొంగలు పగులగొట్టి నగదు చోరీకి పాల్పడటం గమనార్హం. దేవాలయంలో జరిగిన దొంగతనంకు సంభదించి సదరు దేవాలయం నిర్వాహకులు నేలకొండపల్లి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అయితే, ఇటీవల కొరట్లగూడెం, నేలకొండపల్లి లోని పలు దేవాలయాలలో గుర్తు తెలియని దొంగలు చోరీలకు పాల్పడుతుండటంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళ్ళల్లో గ్రామాలలో పోలీసులు గస్తీ ముమ్మరం చేసి దొంగతనాలను నివారించాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య

*అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 15, (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామంలో మనోవేదనకు గురై ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్యచేసుకున్న సంఘటన శుక్రవారం జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికిచెందిన బలగాని సందీప్ (20) గతంలో పోక్సో కేసులో నిందితుడని, కేసు కోర్టులో చివరి దశలో ఉన్నదని,ఆ కేసులో శిక్ష పడుతుందని భయాందోళనకు గురై, మనోవేదనతో శుక్రవారం తెల్లవారు జామున ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలియజేశారు. మృతుని సోదరుడు వెంకన్న పిర్యాదు మేరకు ఏఎస్సై అంజయ్య కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం తరలించారు.

## నేరేడ శివాలయం పూజారి కన్నుమూత

*చింతకాని,డిసెంబర్ 15, (ప్రభాతవార్త) :*

మండల పరధిలో లచ్చగూడెం గ్రామానికి చెందిన నేరేడ శివాలయం



ప్రధాన అర్చకులు ఇంగువా విష్ణువర్ధన్ (75) (పెద్ద అయ్యగారు) శుక్రవారం మృతి చెందారు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఆయన చేతుల మీదగా ఎన్నో శుభకార్యలు జరిపించి శివాలయంలో 40 సంవత్సరాల నుండి పూజారిగా కొనసాగారు అనేక శుభకార్యాలలో జరిపించడంలో ఆయనకు సాటి ఎవరు లేరు అనేది చెప్పవచ్చు అలాంటి మంచి మనసున్న పూజారిని కోల్పోయామని నేరడ లచ్చగూడెం గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి చెందారు ఆయన అంత్యక్రియలు నేడు ఆయన స్వగ్రామమైన లచ్చగూడెం గ్రామంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. నేరేడ లచ్చగూడెం గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు పలువురు ఆమన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.




# భూమిలేని పేదలందరికీ సాగు భూమి, ఇండ్ల స్థలాలను ఇవ్వాలి

**-తహసిల్దార్‌కి సిపిఐ(ఎంఎల్)**

**న్యూ డెమోక్రసీ వినతి**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భూమిలేని పేదలందరికీ సాగు భూమి, ఇండ్ల స్థలాలను ఇవ్వాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల తహసిల్దార్‌కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ.. బూర్గంపహాడ్ మండలంలోని ప్రజలకు కనీసం ఒక గుంట భూమి కూడా లేదని, ఉండడానికి ఇంటి స్థలం కూడా లేనటువంటి పరిస్థితి ఉందని, కొంతమందికి గోదావరి వస్తే ఇల్లులు మునిగిపోయే పరిస్థితి ఉందని, కావున ప్రభుత్వం, అధికారులు స్పందించి ఇల్లు లేని వారికి వరద ముంపు ప్రాంత ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, అలాగే మండలంలోని ప్రజలకు బ్రతకడానికి సాగు భూమి ఇవ్వాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీగా కోరారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ.. కలెక్టర్‌కి ఈ సమస్యని తెలియజేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు ముసలి సతీష్, వైఎస్ రెడ్డి, వీరమల్ల ఉమా, నాయకులు ముత్యాల సత్యనారాయణ, సిరిగిడి నరేష్, రవి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం


దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలం పర్ణశాల సబ్ స్టేషన్ మరమ్మత్తుల సందర్భంగా పర్ణశాల సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని దుమ్ముగూడెం విద్యుత్ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పర్ణశాల ఉపకేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు నిలిపి వేయబడుతుందని వినియోగదారులు సహకరించాలని అధికారులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాలలో వైద్యశిబిరం

**విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆర్లగూడెం గిరిజన బాలుర వసతి గృహంలో శుక్రవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని తడి దుస్తులు వాడరాదని, పరిసరాలు ఉంచుకుని దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా 32 మంది విద్యార్థులకు చిరువ్యాధులకు మందులు పంపిణీ చేశారు. అనంతరం పెద్ద ఆర్లగూడెం గ్రామంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని, సబ్ సెంటర్‌లో ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది గంగాధర్, గంగమ్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాలిపేరు ఆయకట్ట రైతులతో సమావేశం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తాలిపేరు ప్రాజెక్టు ఆయకట్ట రైతులతో శనివారం చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామం వద్ద రైతు వేదిక నందు సమావేశం ఏర్పాటు చేసినట్లు తాలిపేరు ప్రాజెక్టు కార్యనిర్వాహక ఇంజనీర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాలిపేరు ప్రాజెక్టులో ప్రస్తుత నీటి లభ్యత, నీటి అవసరాలు రెండవ జోన్‌కు నీటి విడుదల అవసరాలు తదితర అంశాలపై రైతులతో చర్చించి వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. కావున రైతులందరూ సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఒకేసారి 2 బైకులు చోరీ

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలో గురువారం అర్ధరాత్రి ఒకేసారి రెండు ద్విచక్రవాహనాలు చోరీకు గురైన సంఘటన చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే .. ముందుగా ఇద్దరు దొంగలు మాస్కులు ధరించి సూపర్ బజార్ సెంటర్‌లోని ఒక కిరాణా దుకాణం కింద పార్కింగ్ చేసిన రూ.3 లక్షల విలువ గల యమహా బైకును హ్యాండ్ లాక్ తీసి కొద్ది దూరం తోసుకుంటూ వెళ్లి బైక్ స్టార్ట్ చేసి ఎత్తుకెళ్లారు. సూపర్ బజార్ సెంటర్ నుంచి పాత మార్కెట్ మీదుగా ఐటీడీఏ రోడ్డుకు వెళ్లి రుపా స్కూల్ దగ్గరలోని సూపర్ మార్కెట్ దగ్గర పార్కు చేసి ఉన్న ఇంకొక బైక్‌ని ఇద్దరు దొంగలు కలిసి ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డు వద్దకు తీసుకెళ్లి రెండో బైక్‌ను కూడా స్టార్ట్ చేసి ఇద్దరు కలిసి రెండు బైకులు తెలంగాణ బోర్డర్ దాటించి పురుషోత్తపట్నం గ్రామం మీదుగా ఆంధ్రకు తీసుకెళ్లిపోయారు. బైకును వెతకడానికి ద్విచక్రవాహన యజమానులు చింతూరు మండలం చట్టి వద్దకు వెళ్లగా అక్కడ సిసి ఫుటేజ్ చూడటానికి అక్కడ ఆర్టీఓ, చెక్‌పోస్ట్ సిబ్బంది సహకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దయచేసి నెల్లిపాక, చింతూరు, మోతుగూడెం, కుంట ఏరియాలో ఉన్న స్థానికులు ద్విచక్రవాహనం కనపడితే సమాచారం ఇవ్వాల్సిందిగా వేడుకుంటున్నారు.

## నెహ్రూ కప్ నిర్వహణలో యువత భాగస్వాములు కావాలి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:



భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో డిసెంబర్ 26 నుంచి జనవరి 7 వరకు నిర్వహించనున్న 28వ నెహ్రూ కప్ అంతరాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల నిర్వహణలో యువత భాగస్వామ్యం కావాలని నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి పిలుపునిచ్చారు. భద్రాచలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 26, 27 తేదీలలో స్నేహపూర్వక మ్యాచులు ఉంటాయని పేర్కొన్నారు. 28 నుంచి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడా జట్లతో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈసారి మొత్తం 24 టీములు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. టోర్నమెంట్ విజయవంతం చేయటానికి అన్ని వర్గాల ప్రజల సహకారం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుమ్ములూరి శ్రీనివాస్, కోశాధికారి కుంచాల సదానందం, సభ్యులు పాషా, లల్లు, ఆర్‌కే, పప్పు ప్రసాద్, చందు, గోపి, తేజ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా వస్తున్న కాంగ్రెస్ శ్రేణులకు సంఘీభావం ప్రకటించిన బూర్గంపహాడ్ కాంగ్రెస్

**-సత్తుపల్లి నుండి భద్రాద్రి రాములోరి**

**చెంతకు చేరుకున్న పాదయాత్ర**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

ఇటీవల జరిగినటువంటి సార్వత్రిక ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మొక్కుబడిలో భాగంగా సత్తుపల్లి నుంచి భద్రాచలం శ్రీ రాములవారి దర్శనానికి పాదయాత్రగా వస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలకు బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు మార్గం మధ్యగా కొబ్బరి నీళ్లు ఇచ్చి, శాలువాతో సత్కరించి వారి పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. బూర్గంపహాడ్ సీనియర్ నాయకులు షేక్ చోటే, షేక్ హుస్సేన్, సెనగా కిషోర్, గుండె సతీష్, సందీప్, గుండె మహేష్, గోనెల ప్రశాంత్, తోకల తేజ, మేకల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నాలుగవ రోజుకు చేరిన తపాలా సిబ్బంది సమ్మె

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తపాలా శాఖకు చెందిన ఇండియన్ జేఏసీ పిలుపు మేరకు దుమ్ముగూడెం మండలంలోని గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె శుక్రవారం నాలుగవ రోజుకు చేరుకుంది. దుమ్ముగూడెం పోస్టు బ్రాంచ్ కార్యాలయం వద్ద జరిగిన సమ్మె శిబిరంలో నాయకులు మాట్లాడుతూ .. గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని మొండి వైఖరిని విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సమ్మె శిబిరంలో ఏఐజీడీఎస్‌యూ, ఎన్‌యూజీడీఎస్‌యూ నాయకులు, పలువురు ఏబీపీఎంలు, బీపీఎంలు, గ్రామీణ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీవీపీ జనగామ శాఖ ఆధ్వర్యంలో బస్‌డిపో అధికారికి వినతి

జనగామ రూరల్, డిసెంబరు 15 ప్రభాతవార్త :

జనగామలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో జనగామ బస్‌డిపో అధికారికి వినతిపత్రం అందచేశారు. శుక్రవారం ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ జనగామలోని ఎర్రగొల్లపహాడ్ గ్రామానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు జనగామకు చదువుకోవడానికి సుమారు నాలుగు కిలోమీటర్లు కాలినడకన వచ్చి బస్సులు ఎక్కుతున్నారని తెలిపారు. విద్యార్థులలో సుమారు 20 నుంచి 25మంది అమ్మాయిలు ప్రతీరోజు సాయంత్రం ఇంటికి వెళ్లేసరికి 7.30 అవుతుందని, అమ్మాయిలు మెయిన్‌రోడ్డునుంచి ఊర్లోకి వెళ్లడానికి మార్గమధ్యంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విద్యార్థులు, గ్రామ ప్రజల సమస్యను వెంటనే పరిష్కరించి బస్సుసౌకర్యం కల్పించాలని కోరగా సానుకూలంగా స్పందించి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవులపల్లి నితీష్, ఉదయ్‌భాను తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణా పై అధికారులు ఉక్కుపాదం

## - చిన్న మండవ ఇసుక ర్యాంపులో గాడి తీపించిన అధికారులు....
## -పోలీస్, మైనింగ్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్న వైనం.....
## -అక్రమంగా రవాణా చేస్తే చర్యలు తప్పవంటూ హెచ్చరిక...

*చింతకాని, డిసెంబర్ 15, ప్రభాతవార్త*

మండలంలోని యదేచ్ఛగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణా నివారణ లక్ష్యంగా మండల ఉన్నత అధికారులు శుక్రవారం ఉక్కుపాదం మోపారు మండల పరిధిలోని చిన్న మండవ మున్నేటి నుంచి పదుల సంఖ్యలో ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న సంగతి తెలిసిందే దీంతో స్పందించిన పోలీస్, మైనింగ్, రెవెన్యూ, పంచాయతీరాజ్ ఉన్నత అధికారులు చిన్న మండవ గ్రామాన్ని సందర్శించి చిన్న మండవా ఘున్నేటి రాంపులో జెసిపి సహాయంతో గాడి తీపించారు ఎటువంటి ట్రాక్టర్లు వెళ్లకుండా పంచాయతీరాజ్ అధికారులు





సిబ్బందిని కేటాయించారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ చిన్న మండవ మున్నేట్ నుంచి అక్రమంగా ఇసుక అక్రమంగా రవాణా చేస్తే ఎంతటి వారిపైనైనా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు మున్నేటి నుంచి ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే అధికారులకు సమాచారం అందించాలని గ్రామస్తులు వారు కోరారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్ ఎంపీడీవో తేలూరి శ్రీనివాసరావు ఎస్ఐ రాజేందర్ మైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంక్రీట్ మిల్లర్ల దొంగల అరెస్ట్

## - జనగామ పోలీసులను
## అభినందించిన డీసీపీ

*జనగామ, డిసెంబరు 15 ప్రభాతవార్త :*

కాంక్రీట్ మిల్లర్లను దొంగతనం చేసిన నిందితులను అరెస్టు చేయడం జరిగిందని వెస్ట్‌జోన్ జనగామ డీసీపీ పీ.సీతారాం తెలిపారు. శుక్రవారం జనగామ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ సీతారాం దొంగతనాల విషయాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా ఎడ్లపాడు మండలం సోలాస గ్రామానికి చెందిన ముగ్గురు నిందితులు తిరుపతి శివయ్య, తిరుపతి హరికృష్ణ, తిరుపతి బాలయ్య నుంచి రూ.4.10లక్షల విలువైన మూడు కాంక్రీట్ మిల్లర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు ముగ్గురు కూలీపనిచేసుకుని జీవిస్తుంటారని, కుటుంబం గడపడానికి కూలీపని నిమిత్తం వీరు కరీంనగర్ జిల్లా హుస్నాబాద్‌లోని ఒక పెట్రోల్ బంకులో పనిచేయగా వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో ఏదైనా దొంగతనం చేయాలని నిర్ణయించుకుని విలాసవంతంగా జీవించడానికి నిర్ణయించుకుని నెలక్రితం దొంగతనం



చేయడాన్ని నిర్ణయించుకుని హుస్నాబాద్ నుంచి సిద్దిపేటకు వెళ్లి అక్కడ రాత్రి ఒక కాంక్రీట్ మిల్లు కనిపించడంతో దానిని దొంగిలించి చెట్లపొదలలో దాచినట్లు తెలిపారు. అదేవిధంగా ఎల్లమ్మగుడిదగ్గర మరో మిల్లర్‌ను కూడా తెచ్చి రెండు మిల్లర్లను ఒక్కదగ్గర పెట్టారని, కొద్దిరోజుల తరువాత హుస్నాబాద్‌నుంచి జనగామకు వచ్చి జనగామలోని రైల్వేస్టేషన్ దగ్గరలో ఒక కాంక్రీట్ మిల్లర్‌ను కూడా దొంగిలించి మూడింటిని కలిపి ఎక్కడైనా అమ్మేందుకు మూడు మిల్లర్లను జనగామ పట్టణ శివార్లలో పెట్టినట్లు తెలిపారు. కాగా, దొంగిలించిన మూడు కాంక్రీట్ మిల్లర్లను అమ్ముకుం దామని శుక్రవారం మిల్లర్లుపెట్టిన స్థలం వద్ద అనుమానంగా తిరుగుతుండగా జనగామ సీఐ శ్రీనివాస్, క్రైం పోలీసు సిబ్బంది వారిని పట్టుకుని విచారించగా దొంగతనాలకు పాల్ప డినట్లు తెలిపారన్నారు. మూడు మిల్లర్లను దొంగిలించిన నిందితు లను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన జనగామ సీఐ ఎలబోయిన శ్రీనివాస్, ఎస్ఐ జి.అరుణ్, ఏఎస్ఐ పి.శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు కె.మహేశ్, బి.కర్ణాకర్, టి.రామన్నలను డీసీపీ సీతారాం, ఏసీపీ దేవేందర్‌రెడ్డి అభినందించారు.

## మోరాయించిన ఆర్టీసీ బస్సుల ఫాస్ట్‌స్టాగ్
### కోమల్ల టోల్‌ప్లాజా వద్ద ఆర్‌టీసీ బస్సుల నిలిపివేత



*రఘునాథపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :*

వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న కోమల్ల టోల్‌ప్లాజా వద్ద టోల్‌ప్లాజా సిబ్బంది శుక్రవారం ఆర్‌టీసీ బస్సులను నిలిపివేశారు. శుక్రవారం ఉదయం వరకు ఆర్‌టీసీ బస్సులు రవాణా యధావిధంగా కొనసాగాయి. కాగా, ఆర్‌టీసీ ఫాస్ట్‌స్టాగ్ ఒక్కసారిగా మోరాయించడంతో సుమారు 20 ఆర్‌టీసీ బస్సుల వరకు టోల్‌ప్లాజా వద్ద బారులు తీరాయి. దీంతో ప్రయాణీకులు చాలా ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న జనగామ ఆర్‌టీసీ డిపో మేనేజర్ టోల్‌ప్లాజా సిబ్బందితో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని కోరగా బస్సులను పంపించారు. దీంతో ప్రయాణీకులు ఊపిరి పీల్చుకున్నారు.

## ఆయిల్ ఫామ్ పంటల సాగుపై అవగాహన



*కోదాడ రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త*

నీటి లభ్యత తక్కువగా ఉన్న చోట రైతులు మెట్ట పంటలు సాగు చేసుకోవాలని కోదాడ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వాసు రైతులకు సూచించారు. శుక్రవారం స్థానిక రైతు వేదికలో రైతులకు శిక్షణ కార్య క్రమాలను నిర్వహించారు. ఆయిల్‌ఫామ్, వరి నారుమడిపై రైతులకు అవగాహన కల్పించారు. గుడిబండ గ్రామంలో మొక్క జొన్న పంట వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ మండల వ్యవసాయ విస్తరణాధికారి పాలెం రజిని, వ్యవసాయ విస్తరణాధికారులు మహేష్, సల్మా, గ్రామ రైతులు పాల్గొన్నారు.




## సీతంపేట, చిన్న మండవ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

*చింతకాని,డిసెంబర్ 15, ప్రభాతవార్త :*

మండలంలోని సీతంపేట, చిన్న మండవ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని సీతంపేట సర్పంచ్ నారపోగు కొండలరాలు ఖమ్మం జప్ను డిపో అసిస్టెంట్ మేనేజర్ రామిశెట్టి రామయ్యకు శుక్రవారం వినత పత్రం అందజేశారు ఈ సందర్భంలో సర్పంచ్ కొండలరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమును దృష్టిలో ఉంచుకోని మహిళా ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా బస్సు సర్వీస్ కల్పించాలని ఆయన వినతిపత్రంలో పేర్కొన్నారు ఈ సందర్భంలో డిపో అసిస్టెంట్ మేనేజన్ రామయ్య స్పందించి తొందర్లోనే మీ గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తానని హామి ఇవ్వటం జరిగిందన్నారు వినతి పత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంగళం పాండురంగ చార్యులు శెట్టి పోగు నాగరాజు తదితరులు ఉన్నారు.

## గంజాయి అక్రమ రవాణాకేసులో ఇద్దరికి జైలుశిక్ష

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన ఇదనదరు వ్యక్తులకు ఒక్కొక్కరికి పది సంవత్సరాలు జైలు శిక్ష విధిసూనత జిల్లా జడ్జి ఎం.శ్యాంశ్రీ శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి... 2022 నవంబర్ 1వ తేదీన పాల్వంచలోని సోములగూడెం పరిధిలో వాహణ తనిఖీలను చేపట్టిన సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ బృందంకు ఇద్దరు వ్యక్తులు కారులో అనుమానాస్పదంగా కనిపించారు. కారులో ప్రయాణిస్తున్న ఖమ్మంకు చెందిన తెల్లబోయిన ఉమేష్, వైరాకు చెందిన షేక్ అస్లాంలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.33.78 లక్షలు విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కోర్టులో సాక్షులను విచారించిన తర్వాత నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి పది సంవత్సరాలు జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించారు.

## తక్కువ ధరకు ఇంటర్‌నెట్ సేవలను అందించడమే పీఎం వాణి లక్ష్యం



*రఘునాథపల్లి, డిసెంబరు 15 ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంతంలోని సామాన్యప్రజలకు అతితక్కువ ధరకే ఇంటర్‌నెట్ సేవలను అందించాలనే లక్ష్యంతోనే పీఎం వాణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సంస్థ వ్యవస్థాపకులు సూరబ్‌సింగ్ తెలిపారు. మండలకేంద్రంలోని అబ్దుల్‌మియా మీసేవ సెంటర్లో ప్రధానమంత్రి వాణి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సౌజన్యంతో ఎక్స్పైర్టు ఇన్ఫోటెక్ నెట్వర్క్ ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సూరబ్‌సింగ్ మాట్లాడుతూ అతి తక్కువ ధరకు ఇంటర్‌నెట్ సేవలను అందించేందుకు సీఎం వాణి పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని మండలప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్, సంస్థ ప్రతినిధులు స్వప్న, రిచా, సుశాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.




# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*

ఈ నెల 30వ తేదీన జిల్లా కోర్టులో జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా జడ్జి పాటిల్ వసంత్ అన్నారు. కోర్టు కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేఉసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని, పోలీస్ స్టేషన్ వారీగా పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కాంపౌండ్ కేసులను, ఈపీటీ కేసులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు




న్యాయం జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు బత్తుల రామారావు, సుచరిత, డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, పీపీలు పోసాని రాధాకృష్ణమూర్తి, విజయ్‌కుమార్, వెలగల నాగిరెడ్డి, ఏపీపీలు లావణ్య, విశ్వశాంతి, బార్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, కొత్తపల్లి రామారావు, గాదె రామచంద్రారెడ్డి, అంబటి రమేష్, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన విజయభాస్కరరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15:*



రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనుసూయ(సీతక్కను) శుక్రవారం మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి అధ్వర్యంలో శుక్రవారం మణుగూరు, పినపాక మండలాల రెడ్డి సమాఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక, మణుగూరు మండలాల రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి, సానికొమ్ము వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు దొంగలు అరెస్టు

**- 16 తులాల బంగారం స్వాధీనం**

**-మణుగూరు సీఐ ఏ. రమాకాంత్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15:*

మణుగూరు మండల కేంద్రంలోని ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 16 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు మణుగూరు సీఐ ఏ. రమాకాంత్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు ఆదేశాల మేరకు తనతో పాటు ఎస్సై రాజేష్, సిబ్బందితో కలిసి స్థానిక శుక్రవారం సురక్షా బస్టాండ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు భద్రాచలంకు చెందిన మర్రి సాయితేజ, నిరంజన్‌లు అనుమానాస్పదంగా కన్పించారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా మణుగూరు మండల కేంద్రంలోని శ్రీశ్రీనగర్, సుందరయ్యనగర్ గ్రామాల్లో రెండు ఇళ్లల్లో దొంగతనానికి పాల్పడినట్లు వారి వద్ద నుంచి 16 తులాల బంగారం స్వాధీనం చేసుకుని భద్రాచలం జైలుకు పంపినట్లు తెలిపారు.

**మరో దొంగ అరెస్టు...:** మణుగూరు మండల కేంద్రంలోని పలు దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడిన దొంగలను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 12వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు శుక్రవారం మణుగూరు సీఐ ఏ. రమాకాంత్ తెలిపారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేందర్‌రావు ఆదేశాల మేరకు తనతో పాటు ఎస్సై రాజేష్, సిబ్బందితో కలిసి శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కన్పించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా ఇటీవల మణుగూరులోని పలు దేవాలయాల్లో హుండిలను పగలగొట్టి అందులో డబ్బులు దొంగతనం చేసినట్లు అతని వద్ద నుంచి రూ.12వేలు నగదు స్వాధీనం చేసుకుని భద్రాచలం జైలుకు పంపనట్లు ఆయన తెలిపారు.

## పలువురు ప్రజాప్రతినిధులకు సత్కారం

*భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త*

ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్‌రావు ఇటీవల అసెంబ్లీకి ఎన్నికైన ప్రజాప్రతినిధులను హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, డోర్నకల్ ఎంఎల్ఏ రామచంద్రనాయక్, రామగుండం ఎంఎల్ఏ మక్కన్‌సింగ్ ఠాకూర్‌లను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానం చేశారు. రాష్ట్ర నాయకులు ఎన్ఎస్ఆర్ అధినేత సంపత్‌రావు, నాయకులు లింగంపల్లి వేణురావు, సీనియర్ రిటైర్డ్ అధికారి దేవల్ల గురువయ్య, చిట్యాల మండల అద్యక్షులు గూట్ల తిరుపతి, రేగొండ మండల అద్యక్షులు ఇప్పకాయల నరసయ్య, గణపురం మండల అద్యక్షుడు రేపాక రాజేందర్, గణపురం మండల వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు వెంపటి భువనసుందర్, నాయకులు సూరం వీరేందర్, పాల్గొన్నారు.

## కిన్నెరసాని మంచినీటి పథకం కార్మికులకు అండగా ఉంటాం

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం పట్టణానికి తాగునీటిని అందిస్తున్న కిన్నెరసాని తాగునీటి పథకంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, కార్మికులకు కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. సుధీర్ఘ కాలంగా ఈ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులను పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు శ్రమిస్తున్నారని, అధికారులు వారి శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని కోరారు. గెద్దాడు నగేష్, కార్మికులు పాల్గొన్నారు.

## ప్రశంసలు అందుకున్న భూపాలపల్లి ఎంఎల్ఏ పిఆర్ఓ శ్రీనివాస్

*భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త*



భూపాల పల్లి నియోజక వర్గ ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణరావు పీఆర్ఓ శ్రీనివాస్ రాజనీతి స్ట్రాటజీస్ ఎక్స్‌పీరియన్స్ సర్టిఫికెట్‌ను అందు కున్నా రు. లకిడికాపూల్‌లోని ఓ హోటల్‌లో శుక్రవారం రాజనీతి స్ట్రాటజీస్ సంస్థ సీఈఓ ఎర్రబెల్లి రజనీకాంత్ ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భూపాలపల్లికి చెందిన శ్రీనివాస్‌కు ప్రశంసా పత్రంతో పాటు సర్టిఫికెట్‌ను అందజేయటం జరిగింది. ఈ సందర్భంగా రజనీకాంత్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మా సంస్థ ద్వారా భూపాలపల్లి నియోజక వర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు దగ్గర అంకితభావంతో పనిచేస్తూ, ఎంఎల్ఏగా గెలుపొందుటకు పిఆర్ఓగా విశేష కృషి చేసినందున రాజనీతి స్ట్రాటజీస్ సంస్థ గుర్తించి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ప్రశంసా పత్రంను అందజేయటం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణలో సర్వేలు జరపటం, వాటిని విశ్లేషించటంలో మా సంస్థ అత్యంత విశ్వసనీయమైందని మరో సారి నిరూపించిందని అన్నారు.

## సీనియర్ క్లరికల్ స్టాఫ్‌కు న్యాయం చేయాలి

*భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త*

సీనియర్ క్లరికల్ స్టాఫ్‌కు న్యాయం చేయాలని సెక్రటేరియల్ స్టాఫ్ అసోసియేషన్ అద్యక్ష, ప్రధాన కార్యదర్శి చిప్పకుర్తి రమేష్, బోగ రమేష్ కోరారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో చాలా మంది సీనియర్ క్లరికల్ స్టాఫ్ గనులపై పనులు చేస్తున్నారని, బదిలీల విషయంలో వారికి తగురీతిలో న్యాయం చేయాలని కోరారు. ఇప్పటికే సీనియర్ క్లర్స్ బదిలీల విషయంలో ధరఖాస్తు చేసుకున్నందున వారందరికి న్యాయం చేయాలని కోరారు. నాయకులు కరీం, మల్లేపల్లి రవి, దాసరి సదానందం, చంద్రయ్య, కృష్ణారెడ్డి, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక సంఘాలను తిరస్కరించాలి

*భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త*

కార్మిక వ్యతిరేక సంఘాలను సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో తిరస్కరించాలని తెలంగాణ గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర అద్యక్షుడు సాదినేని వెంకటేశ్వర్‌రావు కార్మికులను కోరారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 1వ గని వద్ద విప్లవ కార్మిక సంఘాల ఆద్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లాభాలతో నడుస్తున్న సింగరేణిలో భూగర్భ గనుల మూసివేత విచ్చల విడిగా సాగుతుందని, ఒకప్పుడు సింగరేణి పరిశ్రమలో 1 లక్షా 16 వేల మంది కార్మికులుండగా 64 భూగర్భ గనులను 22కు కుదించారని ఆరోపించారు. లాభాల బాటలో పయనిస్తున్న సింగరేణి పరిశ్రయ మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని ఇందుకు జాతీయ కార్మిక సంఘాల విధానాలే కారణమని అన్నారు. సింగరేణిలో భూగర్భ గనులు, పరిశ్రమ రక్షణ, ప్రవేటీకరణ వ్యతిరేకంగా సంస్ధను కాపాడుకోవటం కార్మికుల తక్షణ కర్తవ్యమని అన్నారు. ఈ ఎన్నికల్లో విప్లవ కార్మిక సంఘాలను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో జిఎల్‌బికేఎస్ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రగిరి శంకర్, ఆరెల్లి క్రిష్ణ, సిహెచ్‌నర్సింగం, ఆర్ సమ్మయ్య, నున్నా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

*భూపాలపల్లి, డిసెంబర్15, ప్రభాతవార్త*

సింగరేణి ఆవిర్భావ వేడుకలను భూపాలపల్లి ఏరియాలో ఘనంగా నిర్వహించాలని జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. జీఎం కార్యాలయంలో శుక్రవారం డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం అద్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ వేడుకలను సింగరేణి క్రీడా మైదానంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. వేడుకలను పురస్కరించుకొని రకరకాల ఆటలు, పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, డీజీఎం సివిల్ రవికుమార్, అధికారులు జోతి, శ్రీనివాస్, రజనీకుమారి, రవికుమార్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

కొత్తగూడెం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త: ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని, వారికి జీవనభృతి కల్పించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... నూతన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణంం వల్ల ఆటో కార్మికులు ఆటోలను నడపలేక కనీసం కిస్తీలు కూడా కట్టలేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని, వేలాది ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల నుంచి ఆటో డ్రైవర్లకు కనీస వేతన జీవో విడుదల చేయలేదని, గుర్తు చేశారు. డ్రైవర్లకు కనీస వేతనం జీవో 25 విడుదల చేయాలని, ట్రాఫిక్ చలాన్‌లు రద్దు చేయాలని, ప్రతీ ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం అందజేయాలని, ఏ షరతు లేకుండా ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల బీమా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి, నిరంజన్ కుమార్, నాగుల రవికుమార్, వంగా రవిశంకర్‌లు పాల్గొన్నారు.






## మంత్రి పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

చంద్రుగొండ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ యువ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఉప సర్పంచ్ ధరావత్ రామారావు, మచ్చ కుమార్ పసుపులేటి మంగయ్య, షఫీ, సైదా మరికొందరు కాంగ్రెస్ నాయకులు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో కలిసి పుష్పగుచ్చాలు అందించి సన్మానించారు. అదే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణను కలిసి పుష్పగుచ్చాలు అందించారు.

## చీకటి సూర్యుల కాలనీలను కట్టిస్తాం

**- గుర్తింపు ఎన్నికల్లో బీఎంఎస్‌ను గెలిపించండి**

కొత్తగూడెం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:



చీకటి సూర్యుల కాలనీలను కట్టిస్తామని, సొంతింటి కలను నెరవేరుస్తామని బీఎంఎస్ నాయకులు అన్నారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ ఆధ్వర్యంలో సత్తుపల్లి సమంత సీఎస్‌పీ కొత్తగూడెం ఏరియా గేట్ మీటింగ్‌లో కార్యదర్శి నాగప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్‌నాయక్, పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ... సింగరేణి వ్యాప్తంగా 40 వేల కార్మిక కుటుంబాలకు నివాస యోగ్యమైన జిల్లా కేంద్రాల్లో 250 గజాల ఇంటి స్థలం కేటాయింపు చేయిస్తామని, ఇండ్ల నిర్మాణానికి 20 లక్షల వడ్డీలేని రుణ సదుపాయం కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగం చందర్, మొగిలిపాక రవి, నాగ, ఉప్పు శ్యాంసుందర్, మల్లారెడ్డి, అయితా రవి తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్‌ను గెలిపించండి: రజాక్

కొత్తగూడెం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:



ఈ నెల 27వ తేదీన జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో మరోసారి టీబీజీకేఎస్‌ను గెలిపించాలని ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ అన్నారు. ఏరియాలోని జీకేవోసీ, పీవీకే 5 గనుల్లో గుర్తింపు సంగం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ఏరియా కార్మికులకు అందుబాటులో ఉన్నామని, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అవినీతికి తావు లేకుండా నిస్వార్థంగా సేవలందించడం జరిగిందన్నారు. వీకే వోసీ, జీకేవోసీ మూతపడిన సందర్భంలో మెజార్టీ కార్మికులను ఏరియాలోనే సర్దుబాటు చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో కూసన వీరభద్రం, కాపు కృష్ణ, గోపు కుమార్, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, గడప రాజయ్య, సదానందం, చాట్ల రామారావు, గణేష్, రాజేంద్రప్రసాద్, విజయకుమార్, భద్రయ్య, రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## స్వామియే శరణం అయ్యప్ప

పాల్వంచ క్రైం, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:



పాల్వంచలోని నాగారం కాలనీలో శుక్రవారం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగాయి. పాల్వంచ సీఐ వినయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఇరుముడికి బయల్దేరిన అయ్యప్ప స్వాములకు మణికంఠుని ఆశీస్సులతో అందరూ చల్లగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాల్వంచ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణ, గ్రామీణ పరిధిలోని విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులకు సహకరించాలని ఏడీఈ ఒక ప్రకటనలో కోరారు. శనివారం సీతారాంపటనన‌ం 220 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు ఉన్న దృష్ట్యా ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరా నిలిపివేస్తారన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి గేట్ వితరణ

పాల్వంచ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:



పాల్వంచలోని జీఎస్ ఫంక్షన్ హాల్ అధినేత, వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, రాజ్యలక్ష్మి దంపతులు, సాయిలిఖిత్‌లు అంగన్‌వాడీ కేంద్రానికి ఐరన్ గేట్‌ను వితరణగా అందించారు. పాత పాల్వంచలోని అంగన్‌వాడీ కేంద్రానికి గేట్ లేకపోవడంతో పాఠశాలలో పశువులు వచ్చి చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని అంగన్‌వాడీ టీచర్ మంజుల తెలపడంతో వారు వెంటనే స్పందించి గేటును వితరణగా అందించారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన కొత్వాల

పాల్వంచ, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చాన్ని అందించి నియోజకవర్గం అభివృద్ధిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, బాలినేని నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి

ములకలపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గృహనిర్మాణశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి, ఇల్లెందు ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, కోరం కనకయ్యలను అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సర్దార్, చంద్రుగొండ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు బోర సురేష్, మైనార్టీ నాయకులు ఫజల్, అయ్యప్పరాజ్, శ్రీకాంత్‌లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన మంత్రులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

చుంచుపల్లి, డిసెంబర్ 15 - ప్రభాతవార్త:



మండలంలోని బాబూక్యాంప్ గ్రామ పంచాయతీ పరిధిలోని వాసవీ సూపర్‌మార్కెట్‌లో చుంచుపల్లి మండల ఆర్యవైశ్య మహాసభ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెచ్చ అశోక్‌కుమార్, తమ్మిశెట్టి రమేష్, దాచేపల్లి పిచ్చయ్య, దాచేపల్లి హరికృష్ణ, వెచ్చ అశోక్‌కుమార్, వారణాసి బాబు, కల్యాణ్‌లు పాల్గొన్నారు.

## జాతీయ అథ్లెటిక్స్‌లో అర్హత సాధించిన విద్యార్థికి సన్మానం

ములకలపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త : జాతీయ అథ్లెటిక్స్‌లో ఆర్చరీ విభాగంలో జరిగిన పోటీల్లో అర్హత సాధించిన మండల పరిధిలోని పాత గంగారం గ్రామానికి చెందిన ఇర్పా ప్రతాప్‌ను సర్పంచ్ వాడె లక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వాడే లక్ష్మి మాట్లాడుతూ జాతీయ స్థాయి ఆటల పోటీల్లో గ్రామం తరఫున పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రతాప్ మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించి పలువురికి ఆదర్శంగా నిలవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునేష్, ఉపాధ్యాయురాలు నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు సునీత, అరుణకుమారి, ఇర్పా ప్రసాద్, ఈర్ల రామ్మోహనరావు, వాడే శేషగిరి పాల్గొన్నారు.



# బాల్యతండా ఆలోచన బాగుంది

**- ఆలయ నిర్మాణం కోసం వినూత్న ఆలోచన**
**- అన్ని పార్టీల నాయకులు ఒక్కటై**
**- రూ.6 లక్షల అవాల డబ్బులు ఆలయ నిర్మాణం కోసం తీర్మానం**
**- మండలంలో ఆదర్శంగా నిలిచిన బాల్యాతండా గ్రామస్తులు**


ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఆలయం

**చంద్రుగొండ, డిసెంబర్ 15 – ప్రభాతవార్త:** మండలంలోని ప్రజలు అందరూ ఆధ్యాత్మిక వైపు అడుగులు వేస్తున్నారు. అందుకు ఉదాహరణ మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో వివిధ దేవాలయాలు నిర్మాణాలు చేపట్టి కొన్ని పూర్తి కాగా మరికొన్ని చివరి దశలో ఉన్నాయి. ఈ ఆలయాలు లక్షలతో కూడిన నిర్మాణాలు కావడంతో ఎక్కువ శాతం విరాళాలపై ఆధారపడి ఉంటాయి. అందుకు ఆ గ్రామంలోని ఉన్న కొందరు ఆలయ కమిటీగా ఏర్పడి ఆలయ నిర్మాణం కోసం అవకాశం బట్టి విరాళాలు సేకరిస్తుంటారు. ఇలాంటి విరాళాల సేకరణలోనే భాగమే బాల్యతండా వాసులు ఓ మంచి వినూత్న ఆలోచన చేపట్టారు. అందుకు ఆ గ్రామంలో ఉన్న వివిధ పార్టీల నాయకులు ఆ గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ఆలయ నిర్మాణం కోసం మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు ఓటర్లకు తన గెలుపు కోసం అవాలా డబ్బులు పంచుతుంటారు. అది అందరికీ తెలిసిన విషయమే. అలాంటి డబ్బులు గ్రామంలో పంచనికుండా ఓటరు డబ్బుకు అమ్ముడు పోకుండా ఎవరి అభ్యర్థికి వారు ఓటు వేసి అందుకు ఓటరుకు స్వేచ్ఛనిస్తూ ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అందుకు ఆయా పార్టీ నాయకులు ప్రచారాలు జరుపుకున్నారు. ముందుగా ఆ నాయకులు తీర్మానించుకున్న విధంగా అన్ని గ్రామాల్లోనే ఓటర్లకు నిష్పత్తి ప్రకారం ఎంత అయితే పంచాలకున్నారో అంత మొత్తాన్ని ఆ గ్రామంలో ఉన్న ఆలయ కమిటీకి అందజేయాలని తీర్మానించగా రెండు ప్రధాన పార్టీలు అనగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు అభ్యర్థులు పోటీలో నిలబడగా ఒక్కొక్కరు రూ.3 లక్షల చొప్పున రూ.6 లోలు అందజేశారు. ఈ నగదును బ్యాంకులో జమచేసి ఆలయ నిర్మాణ పనుల కోసం వాడుతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా గ్రామంలో ఆలయ నిర్మాణం కోసం ప్రతీ ఇంటికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు, ఆపై రూ.50 వేలు విరాళ్ళాలు అందజేసిన వారు మరికొందరు భక్తులు ఆలయ నిర్మాణం కోసం ఇటుక, సిమెంట్, ఐరన్, కంకర, ఇసుక అదే విధంగా ఆలయముఖ ద్వారం ధ్వజస్తంభం విగ్రహ దాత పాటు మరికొన్ని వస్తువులు అందజేయడంతో ఇప్పటికే పనులు దాదాపు పూర్తి కానున్నాయి.

ఈ పనులు మరొక రెండు మూడు నెలల్లో పూర్తి చేసి ఆలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది.



## ర్యాగింగ్ దుష్ట సంప్రదాయం

**- సీనియర్లు జూనియర్లకు సహాయం చేయాలే కానీ ర్యాగింగ్ చేయకూడదు**
**- పాల్వంచ డీఎస్పీ వెంకటేష్**

**పాల్వంచ, డిసెంబర్ 15 – ప్రభాతవార్త:** పాశ్చాత్య సంస్కృతి నుంచి దిగుమతి చేసుకున్న దుష్ట సంప్రదాయం ర్యాగింగ్ అని పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ర్యాగింగ్ సంస్కృతితో భారతదేశంలోని ఎన్నో యూనివర్సిటీలు, కాలేజీల్లో జూనియర్ విద్యార్థులు ఎంతో మంది ప్రాణాలు తీసుకున్నారన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్లకు సహాయం చేయాలే కానీ ర్యాగింగ్ చేయకూడదని అన్నారు. జూనియర్లు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ ఎస్సై రమాదేవి, ఏయూటీహెచ్ వి.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

## అవగాహనే వ్యాధి నివారణకు మార్గం



**కరకగూడెంలో కుష్టు వ్యాధిపై జిల్లా వైద్యబృందం సర్వే**

**కరకగూడెం,ప్రభాతవార్తః** కరకగూడెం ప్రాథమిక కేంద్రం వైద్య అధికారి ఆద్వర్యంలో మండలంలోని 4ఆరోగ్య ఉప కేంద్రాలలో కుష్టువ్యాధి నివారణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య బృందం శుక్రవారం పర్యటించి వైద్యులు 4 బృందాలుగా విడిపోయి ప్రతీ ఆరోగ్యకేంద్రంలో అనుమానిత మచ్చలు కలిగిన వ్యక్తులను పరిశీలించటం జరిగింది. అలాగే ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన కల్పించటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పూర్వంకాలం నుంచి మానవులను పట్టి పీడిస్తున్న రకరకాల వ్యాధుల్లో ఇది ఒకటి. గతంలో దీన్ని భయంకరమైన వ్యాధిగా పరిగణించారు. ఈ వ్యాధి సోకిన వారిలో నాడీ వ్యవస్థపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఆ తరువాత చేతులు, కాళ్లపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ముందు జాగ్రత్తలు పాటిస్తే ఈ వ్యాధిని పూర్తిగా తగ్గించవచ్చు. ప్రజలలో కుష్టు నివారణపై అవగాహన కల్పించేందుకు ప్రతీ సంవత్సరం జనవరి 30వ తేదీన ప్రపంచ కుష్టు నివారణ దినోత్సవం జరుపుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దుర్గా భవాని, ఎమ్ ఎల్ హెచ్ పి రమాదేవి, డిపి ఎమ్ ఎమ్ ఎస్ శ్రీను, సత్యనారాయణ, ముత్యాలరావు, కృష్ణమూర్తి, మోహన్, వెంకటేశ్వర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నాం : మండె

**కొత్తగూడెం, డిసెంబర్ 15 – ప్రభాతవార్త:** వరిధాన్యం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. స్థానిక కొత్తగూడెం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సొసైటీ పరిధిలో మొతనతం 12 వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి వరి ధాననయం కొనుగోలు కేంద్రాలను ద్వారా ప్రభుత్వ మద్దతు ధరకు వరి కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని ఏఈవో వద్ద టోకెన్లు తీసుకున్న తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రాలకు రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బండి అమృతరావు, గుగులోత్ చందర్, తీట్ల విజయకుమారి, పోటు



వెంకటేశ్వర్లరావు, గుగులోత్ విజయ, కంటెం సత్యనారాయణ, పండ్ల సారయ్యలు పాల్గొన్నారు.



## రెండో రోజు కొనసాగిన క్రీడలు

**- ఉల్లాసంగా పాల్గొన్న క్రీడాకారులు**

**పాల్వంచ, డిసెంబర్ 15 – ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న బాల బాలికలకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో రెండో రోజు కొనసాగాయి. విద్యార్థులు ఉల్లాసంగా క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు ఈ పోటీలు జరుగుతున్నాయి. భద్రాచలం పరిధిలోని మొత్తం 7 జోన్ల నుంచి 674 మంది బాలురు, 621 మంది బాలికలు మొత్తం 1295 మంది 8 క్రీడాంశాల్లో ఈ క్రీడా పోటీలకు హాజరయ్యారు. ఈ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం చేశారు. వివిధ క్రీడాంశాల్లో ఉన్నత ప్రతిభ కనపర్చిన విద్యార్థులను గుర్తించి రాష్ట్రస్థాయి గిరిజన క్రీడోత్సవాలకు పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడోత్సవాలకు పరిశీలకులుగా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ మనెమ్మ, చంద్రమోహన్, నరసింహారావు, రూపాదేవి, జహీరుద్దీన్, తిరుమలరావు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## వరాహావతారంలో పర్ణశాల రామయ్య

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన దుమ్ము గూడెం మం డలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో బుధవారం అధ్య యనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రీసీ తారామచంద్రస్వామి వారు శుక్రవారం వరావాోవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీస్వామి వారి



అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంతరం శ్రీస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపంలో ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు వరాహావతారం విశిష్టతను వివరించారు. ప్రజాసృష్టి చేద్దామనుకున్న స్వయంభువుని, బ్రహ్మాదుల మొర విన్న నారాయణుడు నీటిలో మునిగి ఉన్న భూమిని పైకి తీయడానికి వరాహావతారాన్ని ధరించాడు. భూమిని తన కోరలతో పైకెత్తాడు. ఈ కార్యంలో ఆటంకం కలిగించిన లోక కంఠకుడైన హిరణ్యాక్షుడు అనే రాక్షసుడిని సంహరించి భూమిని రక్షించాడు. రాహుగ్రహ బాధలున్న వారు ఈ అవతారాన్ని చూడడం వలన ఆ బాధల నుండి విముక్తులవుతారని భక్తులకు వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తాడేపల్లిగూడెంకు చెందిన కే.శారద భాగవతారిణి ఆధ్వర్యంలో భక్త మీరాభాయి – హరికథ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం 4.30 నిమిషాలకు శ్రీస్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది శ్రీకాంత్ కృష్ణమాచార్యులు, ఆలయ ఏఈవో శ్రవణ్‌కుమార్, అనిల్, రామారావు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్చ్ ప్రసాద్, రాము, శివ, శేషం కిరణ్‌కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు శ్రీస్వామి వారు నరసింహావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులకు రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ ఆదేశాలు





ఖమ్మం, డిసెంబర్ 15, ప్రభాతవార్త ః ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ తెలిపారు. తొలిమెట్టు, ఉన్నతి,లక్ష్య కార్యక్రమాల అమలు పై శుక్రవారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ పాఠశాల విద్యా సంచాలకులు శ్రీ దేవసేన, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులతో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి జూమ్ ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో ప్రాథమిక దశలో 75 శాతం మంది విద్యార్థులకు పూర్తి స్థాయి విద్యా ప్రమాణాలు ఉండటం లేదని తొలిమెట్టు కార్యక్రమాన్ని గత సంవత్సరం ప్రారంభించామని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం ద్వారా మొదటి సంవత్సరం మంచి ఫలితాలు వచ్చాయని, దీనిని కొనసాగిస్తూ మరింత మెరుగైన ఫలితాల సాధన దిశగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా కనీస విద్యా ప్రమాణాలు అందే దిశగా మనమంత సమిష్టిగా పనిచేయాలని అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలకు అక్షరాలను గుర్తించడం, చిన్న చిన్న వ్యాసాలు చదవడం, బేసిక్ మాథ్స్ తదితర అంశాల పై పిల్లలను భాగస్వామ్యం చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో బోధన జరిగే విధంగా కార్యాచరణ సిద్ధ చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. జిల్లాలో ప్రాథమిక విద్యార్థుల విద్యా ప్రమాణాలు పురోగతి వివరాలను ఎప్పటికపుడు పరిశీలించి యాప్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. ప్రతిరోజు పిల్లలు చదివే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో ప్రత్యేకంగా రీడింగ్ పిరియడ్ ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా ఏర్పాటు చేసిన రీడింగ్ రూమ్, గ్రంథాలయాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి చదివే విద్యార్థుల కోసం ఉన్నతి కార్యక్రమాన్ని రూపొందించామని, వివిధ పాఠ్యాంశాలకు సంబంధించి సంపూర్ణంగా విద్యార్థులకు వివరించేందుకు ఉన్నతి కార్యక్రమం తోడ్పడుతుందని, దీనికోసం ప్రత్యేకంగా విద్యార్థులకు వర్క్ బుక్ టీచర్లకు హ్యాండ బుక్కులు కేటాయించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 2 వేల ఉన్నత పాఠశాలల్లో 8,9,10 వ తరగతులలో డిజిటల్ క్లాస్ రూమ్ ప్రారంభించామని, జనవరి మొదటి వారం నాటికి పూర్తిస్థాయిలో ప్రతి ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్ లో ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ. అసెంబ్లీ సాధారణ ఎన్నికల సందర్భంగా పాఠశాలల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు, అట్టి వాటిని పెయింటింగ్, మరమ్మతులు, కనీస మౌలిక సదుపాయాల కల్పన చేసి, చైల్డ్ ఫ్రెండ్లీగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. నమోదులు లేక మూతబడిన పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన అన్నారు. పట్టణ ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీల్లో పిల్లలు ఎక్కువగా ఉన్నట్లు, వారి కోసం పాఠశాలల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. డిజిటల్ తరగతులను పూర్తి స్థాయిలో వినియోగించుకొనేలా చర్యలు తీసుకొవాలని ఆయన తెలిపారు. తొలిమెట్టు కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు, నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు చేపట్టి, అమలును సమీక్షించినట్లు ఆయన అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ ఆర్ఎంఒ రాజశేఖర్, ఏఎంఒ రవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## పెండింగ్ ఫైళ్లు త్వరితగతిన పరిష్కరించాలి

### అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### అధికారులకు జిల్లా కలెక్టర్ హెచ్చరిక

ఖమ్మం,డిసెంబర్ 15, ప్రభాతవార్త ః కలెక్టరేట్‌లో పెండింగ్ ఫైళ్ల త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టరేట్ వివిధ విభాగాల సూపరింటెండెంట్లతో పెండింగ్ ఫైళ్ల పరిష్కారం పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఫైలును వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర ఫైళ్లపై అలసత్వం చూపకూడదని, ఆర్డీవో, తహసీల్దార్, సంబంధిత అధికారులను సంప్రదించి, వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ అవసరాలకు స్థల కేటాయింపు ఫైళ్లపై వేగంగా చర్యలు చేపట్టాలన్నారు. సఖి భవనం, మండల కేంద్రాల్లో సివిల్ సప్లయిస్ శాఖకు నిల్వకొరకు ఎమ్మెల్యే పాయింట్స్, ఎస్సీ స్టడీ సర్కిల్, ఫైర్ సర్వీస్ వారికి శిక్షణ కేంద్రం, సెంట్రల్ ట్యాక్స్ కార్యాలయం, సెంట్రల్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ కు గోడౌన్ల నిర్మాణం తదితరాలకు స్థల సేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల, పిఓబి ఎన్ఓసి లను పరిష్కరించాలని, ధరణి పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి ఎట్టాలన్నారు. గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లోని డొంకల్లో ఆక్రమణలు తొలగించి, ఉపాధి హామి ద్వారా రహదారులు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ కమీషన్, ఎసిబి, క్రమశిక్షణ చర్యలకు సంబంధించి చర్యలు పెండింగులో ఉండకుండా చూడాలన్నారు. సూపరింటెండెంట్లు, సెక్షన్ సహాయకులు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని, ఫైళ్ల పరిష్కారం త్వరితగతిన జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సెక్షన్ల వారిగా పెండింగ్ ఫైళ్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, కలెక్టరేట్ ఏవో అరుణ, సూపరింటెండెంట్లు మీనన్, మదన్ గోపాల్, సత్యనారాయణ, ఇడిఎం దుర్గాప్రసాద్, ధరణి కోఆర్డినేటర్ శ్రీనివాస్, వివిధ సెక్షన్ ల సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన ఖమ్మం కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను ఖమ్మం కాంగ్రెస్ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు ముస్తఫా, వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ తదితర నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. గురువారం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు తమకు కేటాయించిన ఛాంబర్‌లలో విధులను ప్రారంభించిన విషయం అందరికి తెలిసిందే. కాగా శుక్రవారం జిల్లాకు చెందిన నాయకులు వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళా అధ్యాపకురాలిపై వేధింపులకు గురిచేసిన అధ్యాపకుడు వేణుపై చర్యలు తీసుకోవాలి



ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: గర్ల్స్ కళాశాలలో మహిళ అధ్యాపకురాళ్లకు రక్షణ లేకపోవడం తీవ్ర ఆందోళనకరమని పీడీఎస్‌యు జిల్లా కార్యదర్శి వెంకటేష్,, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్, పీడీఎస్‌యు కార్యదర్శి మస్తాన్, డీవైఎఫ్ఐ సహాయ కార్యదర్శి రమేష్, పీఓడబ్ల్యు కార్యదర్శి మంగతాయి, ఝాన్సీలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఘటన విచారణ చేపట్టాలని డీవ ఈఓ. రవిబాబుకి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినిలు చదివే ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో విద్యార్థినిలతో మహిళ అధ్యాపకురాళ్లతో అసభ్యకరంగా ప్రవర్తించిన అధ్యాపకుడు వేణుపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వేణు ఆకృత్యాలపై అసభ్య ప్రవర్తనపై ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా పై అధికారుల దృష్టికి తీసుకు పోకుండా వెనకేసుకొచ్చిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. అధ్యాపకురాలలపై గత రెండు సంవత్సరాలుగా వేధింపులకు పాల్పడుతు, అసభ్య పదజాలంతా దూషించడం అసభ్య కవితలతో విద్యార్థులు, అధ్యాపకుల గ్రూపులలో పోస్ట్ చేయడంలాంటి చేస్తున్న ప్రిన్సిపాల్ పట్టించుకోకపోవడం ఏమిటన్నారు. ఈ విషయంపై మహిళా అధ్యాపకులు పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టే వరకు జిలాన ఇంటర్మీడియట్ అధికారికి కాలేజ్ ప్రిన్సిపాల్ తెలియజేయకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. కావున తక్షణమే జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించి అధ్యాపకులు వేణు, ప్రిన్సిపాల్‌లను సస్పెండ్ చేయాలని విద్యార్థి, మహిళా, యువజన నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు క్రాంతి, కరణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు మధు, సహా కార్యదర్శి కౌశిక్, పీఓడబ్ల్యు శోభ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుల ఎంపిక



భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త: ముంబైలో ఈనెల 21 నుండి 25 వరకు జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ నుండి ఇద్దరు క్రీడాకారులు ఒక క్రీడాకారిణి ఎంపికైనట్లు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి తెలిపారు. నవంబర్ నెలలో హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో బంగారు పథకాలు సాధించిన ఈ ముగ్గురికి జాతీయ స్థాయి పోటీలకు అవకాశం దొరికినట్లు తెలిపారు. 74 కేజీల విభాగంలో మామిడి భూమిక, 59 కేజీల విభాగంలో సరియం భరత్, 105 కేజీల విభాగంలో గాలి రామ్మోహన్ రావు ఎంపికైనట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులను పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి టీం, భోగాల శ్రీనివాస్ రెడ్డి, జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్, మహంతి వెంకటకృష్ణ జి, గుగులోతు శోభన్ నాయక్, భోగాల వీరారెడ్డి, పట్టణ ప్రముఖ సంఘ సేవకులు, గాదె మాధవరెడ్డి, భద్రాచలం గోల్డ్ యూనియన్ అధ్యక్షులు, ఇజ్జాడ ప్రభాకర్, సిటీ స్టైల్ జిమ్ సభ్యులందరూ అభినందించారు.




## మండల ప్రత్యేక అధికారిగా వీరన్న

అశ్వాపురం,డిసెంబర్15,ప్రభాతవార్త.



మండల ప్రత్యేక అధికారిగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా మత్స్యశాఖ అధికారి బానోత్ వీరన్నను నియమిస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ప్రభుత్వం అమలు చేయనున్న మహాలక్ష్మి చేయూత రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మొదలగు సంక్షేమ పథకాలను సమీక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించారు.

## ఈత తాటి వనాలకు ప్రభుత్వం స్థలం కేటాయించాలి

అశ్వాపురం,డిసెంబర్15,ప్రభాతవార్త.



గౌడ సొసైటీల ఆధ్వర్యంలో ఈత తాటి వనాలు పెంచుకునేందుకు ప్రభుత్వం ఒక్కో సొసైటీకి ఐదెకరాల స్థలం కేటాయించాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు అండెం గంగరాజు కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా సంక్షేమపథకాలు అమలు చేయాలని జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని, ఏజెన్సీ ప్రాంతంలోని గౌడ్‌లకు ఎస్టీ సర్టిఫికెట్లు జారీ చేయాలని, లిక్కర్ మాఫియా అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను మూసి వేయాలని కోరారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి

అశ్వాపురం,డిసెంబర్15,ప్రభాతవార్త.



అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని శుక్రవారం మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీ శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం 58రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలర్పించిన అమరజీవిగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బచ్చు స్వరాజ్యరావు సెక్రటరీ రేపాక వెంకటరమణ కోశాధికారి కె సందీప్ కొండే సత్యం దోసపాటి చింటూ వీరభద్రం నర్సింహారావు లక్ష్మీనారాయణ స్వామి సురేష్ రాజేష్ ధనుంజయ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన పాయం

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15:



రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును శుక్రవారం హైదరాబా ద్‌లోని సచివాలయం నందు ఏర్పాటు చేసిన నూతన ఛాంబర్‌లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15 :

రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగుటేటి శ్రీనివాసరెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయం నందు మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి అధ్వర్యంలో రెడ్డి సమాఖ్య నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మణుగూరు మండల కేంద్రంలో త్వరలో ఏర్పాటు చేయనున్న వనభోజన మహోత్సవ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆహ్వానించినట్లు తెలిపారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పినపాక, మణుగూరు మండలాల రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు



నాసిరెడ్డి సాంబశివరెడ్డి, సానికొమ్ము వెంకటరెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, ఉడుముల తిరుపతిరెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సురేందర్‌రెడ్డి, నాగిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, అశోక్‌రెడ్డి, ఆదిరెడ్డి, మాధవరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల సంక్షేమమే ధ్యేయం

**-మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15:



సింగరేణి కార్మికుల సంక్షేమమే ధ్యేయమని, మణుగూరు ఏరియాలో కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేశామని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన శుక్రవారం పీకేఓసీ-2 నందు జరిగిన ఫిట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. జాతీయ కార్మిక సంఘాలు కార్మికులకు అలమికాని హామీలు ఇవ్వడం, మోసపూరిత మాటలు చెప్పడం తప్ప కార్మికులకు ఒరగబెట్టింది ఏమీలేదన్నారు. ఈ నెల 27న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించాలని కార్మికులను కోరారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు అబ్దుల్‌రవూఫ్, వీరభద్రయ్య, సీహెచ్‌వీ రెడ్డి, కాపా శివాజీ, వర్మ, అశోక్, బుద్దా వెంకటేవ్వర్లు, శంకర్, కాంతారావు, కేవీ రమణ, కృష్ణ, భద్రయ్య, హనుమంతరావు, ముజహిద్ తదితరులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15:



మణుగూరు మండలంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరా ములు వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కత్తి రాము పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు విశ్వనాదగుప్తా, రమేష్‌బాబు, నర్సింహారావు, రాము, భాను శేషుబాబు, బ్రహ్మయ్య, కృష్ణమూర్తి, ప్రసాద్, నాగరత్నమణి, ఇందుమతి, మానస, స్వరాజ్యం పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన మైత్రి గ్రూప్స్ అధినేత వెంకటరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15:



రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగుటేటి శ్రీనివాసరెడ్డిని శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయం నందు మైత్రి గ్రూప్స్ అధినేత సానికొమ్ము వెంకటరెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పినపాక, మణుగూరు మండలాల రెడ్డి సంక్షేమ సమాఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ ట్రస్టు దుప్పట్లు పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 15:



మణు గూరు మండలంలోని వలస ఆదివాసిగ్రామం రేగుల గండిలో శుకవ్రారం దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఛైర్మన్ గంటా రాధ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్మన్ రాధ మాట్లాడుతూ అనేక గ్రామల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగానే పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాల్గవరోజుకు చేరిన పోస్టల్ ఉద్యోగుల సమ్మె

అశ్వాపురం,డిసెంబర్15,ప్రభాతవార్త.

తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కేంద్ర పోస్టల్ సంఘాలు ప్రయత్నించినప్పటికీ ఫలించకపోవడంతో ఉమ్మడి ఖమ్మం డివిజన్ పరిధిలోని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ సంయుక్త ఆధ్వర్యంలో గౌతమీనగర్‌లోని పోస్టాఫీస్ ముందు చేపడుతున్న నిరవధిక సమ్మె శుక్రవారం నాల్గవరోజుకు చేరింది. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను కేంద్రప్రభుత్వం ఆమోదించేవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. 8గంటల పనితో పెన్షన్ సహా అన్ని ప్రయోజనాలు కల్పించాలని, కమలేష్ చంద్ర సిపార్సులను అమలు చేయాలని, గ్రూప్



ఇన్సూరెన్స్ కవరేజ్ 5లక్షల రూపాయలకు పెంచాలని, జిడిఎస్‌తో పాటు కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, ఇన్సెంటివ్ కమీషన్ పద్దతిని రద్దుచేసి ప్రతిపనిని వర్క్‌లోడ్‌కు తీసుకోవాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, బిజినెస్ టార్గెట్‌ల పేరుతో జిడిఎస్‌లపై వేధింపులు ఆపాలని, సత్వర సేవలకై అన్ని బ్రాంచ్‌లలో లాప్‌ట్యాప్‌లు, ప్రింటర్లు బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు. సమ్మెలో జగన్ ఆనంద్ శశిధర్ పృధ్వీరాజు మహేష్ నవీన్‌రెడ్డి వంశీ వెంకటరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడాలి



<u>మరిపెడ,డిసెంబర్15,ప్రభాతవార్త</u>

మున్సిపాలిటికేంద్రంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. శుక్రవారం తహశీల్దారుకు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. పౌరసరఫరాల సంస్థకు కేటాయించిన గోదాం భూమి అన్యాక్రాంతమైందని దానిని స్వాదీన పర్చుకోవాలన్నారు. మండలకేంద్రంలో 2007లో సర్వేనెంబర్ 295/2 పౌరసరఫరాల సంస్థకు ఏకరం రెండు గుంటల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. దీనిని కొంతమంది దళారులు ఆక్రమించుకొని ప్రహరి కూడా నిర్మించారన్నారు. ఇట్టి భూమి హద్దులు నిర్ణయించి పూర్తిస్థాయిలో సర్వే చేసి అన్యాక్రాంతమైన భూమిని స్వాదీనం చేసుకొని పౌరసరఫరాల సంస్థకు అప్పగించాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఎం.డి అబ్దుల్ రషీద్, యాకన్న, దయాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## టిసిసి పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

<u>మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్15,ప్రభాతవార్త</u>

మహబూబాబాద్ జిల్లాలోని టెక్నికల్ కోర్స్ సర్టిఫికెట్ డ్రాయింగ్ లోయర్, హయ్యర్ గ్రేడ్స్, 2టైలరింగ్ ఎంబ్రాయిడ్ లోయర్, హయ్యర్‌గ్రేడ్స్ పరీక్షలు రాయబోయే అభ్యర్థులకు ఫిబ్రవరి2024లో జరిగే టెక్నికల్ కోర్సు పరీక్షలకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లోయర్ గ్రేడ్ పరీక్షలకు 7వ తరగతి ఉత్తీర్ణత సాదించి ఉండాలని, హయ్యర్‌గ్రేడ్ పరీక్షలకు సంబందిత కోర్సులలో లోయర్‌గ్రేడనఉత్తీర్ణత సాదించాలన్నారు. అర్హత, ఆసక్తి కలిగిన విద్యార్థులు డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ.గౌ.ఇన్‌లో ఈనెల 29లోపు ఎలాంటి అపరాద రుసుం లేకుండా ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు ఎసిజిఈ మందుల శ్రీరాములు నెం.9849761012నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

### రామచంద్రునాయక్‌కు ప్రభుత్వ విప్ పదవి పట్ల హర్షం

<u>కురవి,డిసెంబర్15,ప్రభాతవార్త</u>

ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌కు ప్రభుత్వ విప్ పదవి రావడం పట్ల కాంగ్రెస్‌పార్టీ మండల ఉపాధ్యక్షులు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్‌రావులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధికి శరవేగంగా బాటలు పడుతాయన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, వీరభద్రగౌడ్, నారాయణ రాజేందర్‌కుమార్, వీరభద్రం, వీరన్న, చిన్నం గణేష్, తరాల వీరన్న, ఆనందం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రిని కలసిన ఎమ్మెల్యే మురళినాయక్

<u>మహబూబాబాద్,డిసెంబర్15,ప్రభాతవార్త</u>

ఇటీవల రాష్ట్ర ఐటి, పరిశ్రమ, వాణిజ్యం శాసనసభ వ్యవహారాల మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ దంపతులు హైద్రాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి

## తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



<u>ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:</u>

రాష్ట్ర వ్యవసాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తుమ్మల నాగేశ్వర్‌రావును ఇల్లెందుకు చెందిన కాంగ్రెస్ నాయకులు కనగాల పేరయ్య, ప్రభునాథ్, మల్లూరి శ్రీనివాస్ తదితర నాయకులు కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రికి శాలువా, పుష్పగుచ్ఛంతో సన్మానించారు. వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వర్‌రావు వ్యవసాయరంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని రైతులకు న్యాయం చేస్తారని అన్నారు.

## భక్తి శ్రద్దలతో అయ్యపస్వామికి పూజలు



<u>ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:</u>

ఇల్లెందు పట్టణం, మండల వ్యాప్తంగా అయ్యప్పమాలధారులు నిత్యం ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. అయ్యప్పస్వామి కొలువుదీరిన హరిహర క్షేత్రంతో పాటు మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు ఇంటివద్ద ఏర్పాటు చేసుకున్న పీఠాల వద్ద పడిపూజలను నిర్వహిస్తూ భక్తి పారవశ్యంలో మునిగిపోతున్నారు. పట్టణంలో, గ్రామాల్లో నిత్యం పదుల సంఖ్యలో స్వాములు పూజలను నిర్వహిస్తుండటంతో పాటు స్వాములకు బిక్షలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. అయ్యప్పస్వామి పూజలతో పాటు భజన కార్యక్రమాలతో అయ్యప్ప స్వామి పాటలతో ఆధ్యాత్మకతను సంతరించుకుంటుంది.

## ఉన్నతాధికారుల నిర్లక్ష్యం సమస్యల్లో వసతి గృహాలు




<u>ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:</u>

ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో జిల్లాలోని ఐటీడీఏ వసతి గృహాల్లో సమస్యలు పరిష్కారంకాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు హరీశ్ అన్నారు. గురువారం స్థానికి విఠటల్‌రావు భవనంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా సంక్షేమ వసతి గృహాల్లో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఏటీడీవోల పనితీరు అధ్వాన్నంగా తయారైందని అన్నారు. వసతి గృహాల్లో వార్డెన్‌ల పనితీరు మరిదారుణంగా తయారైందని ఇప్పటికైనా ఉన్నతాధికారులు కార్యాలయాలను వదిలి వసతి గృహాలను తనిఖీ చేపట్టాలని ఫలితంగా వసతి గృహాల్లో నెలకొని ఉన్న సమస్యలు విద్యార్థులు పడుతున్న అవస్థలు తెలుస్తాయని అన్నారు. విద్యార్థి సంఘాలు వసతి గృహాల్లోకి వెళ్లొద్దనే తాత్కాలిక జీవోను విరమించుకోవాలని ఫలితంగా వసతి గృహాల్లో నెలకొని ఉన్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లొచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సాయి, సుభాశ్; వెంకటేశ్, నీఈరజ్ పాల్గొన్నారు.




## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలి: ఛైర్మెన్



<u>ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:</u>

పట్టణంలో పురపాలకం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. పట్టణంలోని 22వ వార్డులో నిర్మాణంలో ఉన్న అంబేద్కర్ భవన నిర్మాణ, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులు, గుత్తేదారులతో మాట్లాడుతూ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు.

నాణ్యత విషయంలో ఏమాత్రం అలసత్వం వహించినా సహించేది లేదన్నారు. ఇల్లెందు పురపాలకంను అన్ని విధాలా అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లాలనే ధృడ నిశ్చయంతో అధికారులు బాధ్యతాయుతంగా పనులు చేయాలని అన్నారు. గుత్తేదారులు సైతం నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని సూచించారు. కౌన్సిలర్ అంకెపాక నవీన్, వార రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర ఈశ్వర్, వర్క్ఇన్స్‌పెక్టర్ నర్సింహారావు, సూపర్‌వైజర్ మణిరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆటోడ్రైవర్‌ను పరామర్శించిన ఛైర్మెన్



<u>ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:</u>

ఇల్లెందు పురపాలకం పరిధిలోగల స్వచ్ఛ ఆటో డ్రైవర్‌గా విదులు నిర్వహిస్తున్న పాషా ఆనారోగ్యానికి గురవ్వడంతో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు గురువారం పరామర్శించారు.

ఈ సందర్భంగా పాషా అనారోగ్యంతో రెండు కాళ్లు చచ్చుబడిపోవడంతో మంచానికే పరిమితమయ్యాడని కుటుంబ సభ్యులు తెలిపారు. పాషాకు మెరుగైన వైద్యం విషయంలో ఖమ్మం వైద్యులతో మాట్లాడగా నిమ్స్‌కు రిఫర్ చేయడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్యతో మాట్లాడి నిమ్స్‌లో పాషాకు మెరుగైన వైద్యం అందిలా కృషి చేస్తామన్నారు. పాషాను పరామర్శించిన వారిలో కౌన్సిలర్లు అంకెపాక నవీన్, వార రవి, అక్కపల్లి సతీశ్, ఈశ్వర్, అక్కపల్లి సతీశ్ తదితరులు పాల్గొన్నారు.




# అమరజీవి పొట్టి శ్రీరాములు



**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ ల ఆధ్వర్యంలో అమర జీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పొట్టిశ్రీరాములు సెంటర్ లో గల శ్రీరాములు విగ్రహానికి మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘ నాయకుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు చేసిన సేవలు తెలుగు జాతి మరువలేనిదని పలువురు ఆర్యవైశ్యులు అన్నారు. 58రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అశువులు బాసి అమరుడైనారని అన్నారు. ఆయన ఆశయాల సాధనకోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరావు, శీమకుర్తి సుబ్బారావు, భోగవల్లి రాంబాబు, కలకోటి లక్ష్మీనారాయణ, రామ్మోహన్ రావు, సత్యవరపు సంపూర్ణ, జల్లిపల్లి దేవరాజ్, రావిక్రింద కుమార్ రాజు, సత్యవరపు బాలగంగాధర్, కంచర్ల సత్తిబాబు, వంటిపల్లి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పథకాల అమలుకు ప్రత్యేక అధికారులు
## మండల ప్రత్యేక అధికారిగా పురంధర్

**అశ్వారావుపేట అర్బన్, డిసెంబర్ 15 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పథకాలు సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రతీ నియోజకవర్గానికి, మండలానికి ప్రత్యేక అధికారులను కేటాయించారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు సంబంధించి మహాలక్ష్మి, చేయూత, రైతు భరోసా, గృహ నిర్మాణ తదితర పథకాలు పారదర్శకంగా అమలు జరిపేందుకు గాను వివిధ విభాగాలలో జిల్లా అధికారులుగా ఉన్న వారిని ప్రత్యేక అధికారులుగా కేటాయించారు. ఈ నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గ ప్రత్యేక అధికారిగా పాల్వంచ డిప్యూటీ కలెక్టర్ గా ఉన్న కె మాధవి నియమించబడ్డారు. ఇదిలా ఉండగా అశ్వారావుపేట మండలానికి ప్రత్యేక అధికారిగా బి పురంధర్ ను ఉన్నతాధికారులు నియమించారు. అదే విధంగా దమ్మపేట మండలానికి ఎస్ శ్రీనివాసరావు, చండ్రుగొండ మండలానికి కె సంజీవరావు, ములకలపల్లి మండలానికి ఎం బాబు, అన్నపురెడ్డి మండలానికి డి అనసూయలు ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ప్రియాంక అల ఆదేశాలు జారీ చేశారు.

# నర్సరీ పనులు వేగవంతం చేయాలి - అనసూర్య



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 15, ప్రభాతవార్త**
మండలంలోని పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన నర్సరీలలో మొక్కల పెంపకం పనులువేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ( ఎస్సీ సంక్షేమ జిల్లా అధికారి ) అనసూర్య అధికారులనుఆదేశించారు. శుక్రవారం మండలంలో పర్యటించిన ఆమె నర్సరీలు, డంపింగ్ షెడ్లను పరిశీలించి పలు సలహాలు,సూచనలు చేశారు. పనులలో జాప్యం చేయకుండా హరితహారం కార్యక్రమానికిమొక్కలు సిద్ధమయ్యేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, బ్యాగులలో నింపే మట్టి, ఇసుక నాణ్యమైనవిగాఉండాలన్నారు. ఈమె వెంట ఎంపిడిఓ అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

# పొట్టి శ్రీరాములుకు నివాళులు



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 15, ప్రభాతవార్త**
ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవిపొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతిని మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. స్థానిక పంచాయతీకార్యాలయంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు వనమా గాంధీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ బోధించినసత్యము, అహింస, హరిజనోద్ధారణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడా పద్మ, ఉపసర్పంచ్ పర్సా వెంకటేశ్వరరావు, స్థానికులుభీముడు, వనమా శ్రీను, నగేష్, ప్రవీణ్, పుల్లారావు, నాగేశ్వరరావు, రాకేష్ తదితరులు

# శివాలయ హుండీ లెక్కింపు



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 15, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామివారి దేవాలయంలో శుక్రవారంహుండీ లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజనల్ ఇన్స్పెక్టర్ భేల్ సింగ్ ఆధ్వర్యంలోజరిగిన ఈ లెక్కింపులో అక్టోబరు 05 నుండి నేటి వరకు హుండీ ఆదాయం 1,91,039 రూపాయలునసమకూరాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజరు పాకాల వెంకటరమణ, శ్రీ బాలాజీ ఆలయ మాజీ చైర్మన్ వనమా గాంధీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్లను ఆదుకోవాలి



**అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 15, ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఆటోలకు గిరాకి తగ్గి వారి ఉపాదిని కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని సిఐటియు జిల్లా నాయకులు పిట్టల అర్జున్ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో సుమారు 150 ఆటోలతో ర్యాలీ నిర్వహించి ఆటోడ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలంటూ తహశీల్దార్ జగదీశ్వరప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని కల్పించటంతో ఆటోలు నడుపుకుంటూజీవనం సాగిస్తున్న వారి కుటుంబాలు ప్రశ్నార్థకంగా మారాయని, ప్రభుత్వం ఆటో డ్రైవర్లను గుర్తించి, వారికగుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రతి నెల 15000 ఇవ్వాలని, ఆటో కార్మికులకు తెల్లరేషన్ కార్డులు, ఇళ్ళ స్థలం,ఇళ్ళు మంజూరు చేయాలని, అదేవిధంగా ఆటో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 50 సంవత్సరాలు దాటినఆటో డ్రైవర్లకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు వెంకటరత్నం, సురేష్, బుడేన్, చందు, వెంకటేశ్వర్లు, జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

**అన్నపురెడ్డిపల్లి, డిసెంబరు 15, ప్రభాతవార్త**
నేడు అనగా శనివారం మండల పరిధిలోని పెంట్లం విద్యుత్ ఉప కేంద్రం నందు మరమ్మత్తులకారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని శుక్రవారం అసిస్టెంట్ ఇంజనీర్ తరుణ్ ఒక ప్రకటనలోతెలిపారు. ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 15 ప్రభాతవార్త**
నేడు అనగా శనివారం అశ్వారావుపేట మండలంలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్శాఖ ఎడిఇ బి వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గంగారం 33/11 కెవి విద్యుత్ మరమ్మత్తులు కారణంగా ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకూ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ అంతరాయా కలుగుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఉపాధి హామి పనులను సద్వినియోగం చేసుకోవాలి

**మరిపెడ,డిసెంబర్15,ప్రభాతవార్త**
తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధిహామీ పనులతో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు చెందిన పేదలకు ఉపాధి లభిస్తుందని కూలీలు ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మహాత్మగాంధీ రూరల్ ఎంప్లాయిమెంట్ స్కీం జిల్లా గ్రీవెన్స్ అధికారి బెస్తం ఆదాం అన్నారు. శుక్రవారం మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సోషల్ ఆడిట్ గ్రామసభ సర్పంచ్ జినక మణి అధ్యక్షతన జరుగగా ఆయన హాజరై మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి పనుల కోసం సంవత్సరానికి రూ.కోటి ప్రతిపాదనలు పంపిస్తుండగా దానికి



తగిన విధంగా పనులు కల్పించలేకపోయారని గ్రామస్థాయిలో ఉపాధి సిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 2020డిసెంబర్ నుండి 2023డిసెంబర్ వరకు రూ.3కోట్ల విలువ గల పనులు కల్పించాల్సి ఉండగా కేవలం 83లక్షల విలువ గల పనులు మాత్రమే లేబర్ చేసినట్లు రికార్డుల ద్వారా తెలుస్తుందన్నారు. ప్రజలు పనికావాలని ధరఖాస్తు చేసుకోకపోవడం, అవగాహన లోపంతో ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద రైతుల కూలీలను వ్యవసాయ వంటపొలాల్లో పనిచేయుటకు ఉపయోగించుకొని పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ నెల 20న మండలకేంద్రంలో మండల సోషల్ ఆడిట్ సభ జరుగుతుందని తెలిపారు. గ్రామ సామాజిక తనిఖీ సభలో డిఆర్పి అనిల్, పంచాయతీ కార్యదర్శులు నిరోషా, ఎం.శ్రీలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, కారోబార్ అలువాల యాదగిరి, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

**మహబూబాబాద్,డిసెంబర్15,ప్రభాతవార్త**
టెక్నికల్ విభాగంలో కోర్సులు పూర్తి చేసిన వారికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని జిల్లా ఉపాధి అధికారి రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్ మేనేజ్మెంట్ లో డిప్లొమా లేదా డిగ్రీ, లేదా హోటల్ పరిశ్రమలో ఫుడ్, బెవరేజెస్ సర్వీస్ చేసిన అనుభవం కలిగి ఉండి పాస్ పోర్టు ఉన్న అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వ రంగసంస్థ అయిన 'తెలంగాణ మ్యాన్ పవర్ కంపెనీ' హైద్రాబాద్ వారి ద్వారా జపాన్ లో నెలకు 1లక్షల నుండి 1.5లక్షల వరకు ఆకర్షణీయమైన జీతం ప్యాకేజితో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టామ్కామ్ అభ్యర్థులకు సహాయం చేస్తుందన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు డిసెంబర్ 16న హన్మకొండలోని ములుగురోడ్డులో ఉన్న ప్రభుత్వ ఐటిఐ సెంటర్ లో జరిగే ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ కు 22నుండి 27సంవత్సరాల వయసు ఉన్నవారు తమ లేటెస్ట్ బయోడెటా, సంబంధిత డాక్యుమెంట్లతో హాజరుకావాలని తెలిపారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు జపానీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్ లో పనిచేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలను అందించబడుతాయన్నారు. పూర్తి వివరాలకు 7893566493, 9849639539, 9100798204 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# త్రిశంకు స్వర్గంలో సర్పంచులు

## -చేసిన అప్పులు ఎలా తీరుతాయి..-ఆందోళన చెందుతున్న సర్పంచులు-గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం





**కారేపల్లి,డిసెంబర్ 15, (ప్రభాతవార్త) :** అభివృద్ధి పనులు పూర్తిచేయాలని గత ప్రభుత్వం ఆదేశించిన క్రమంలో అధికారుల హడావిడితో పనులు పూర్తిచేసిన నిధులు విడుదల కాకపోవడంతో అప్పులు చేసి పనులు నిర్వహించిన సర్పంచుల పరిస్థితి నేడు త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు చేసిన అప్పులు వడ్డీలు ఎక్కువ కావడంతో పాటు నిధులు విడుదలవుతాయా లేదా అనేది అర్థం కాని విషయం గా మారిందిని సర్పంచులు ఆందోళన చెందుతున్నారు అధికారం పదవీకాలం కేవలం నెల రోజులే ఉండడంతో మా పరిస్తితి ఏంటి ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే ఆత్మహత్యలే శరణ్యం అంటున్నారు పలువురు సర్పంచులు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నేడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా బి ఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపక్ష పాత్ర వహిస్తుంది సింగరేణి మండలంలో వివిధ గ్రామపంచాయతీలకు సుమారు కోటి 50 లక్షలకు పైగా చేసిన పనులకు నిధులు రావాల్సి ఉంది ఇకపోతే రూ. లక్షలు వ్యయం చేసి నిర్మాణం పూర్తి చేసుకున్న డంపింగ్ యార్డు పంచాయితీలలో నేడు గ్రామ పంచాయితీలకు ప్రభుత్వం ప్రతినెల చెల్లించాల్సిన బిల్లులు జమ చేయడంలో జాప్యంతో పంచాయితీలకు నిధులు రావడంలేదని మేము అప్పుల పాలైయ్యామని సర్పంచులు పనులు చేయలేక ఆందోళన చెందుతున్న పరిస్థితి నేడు పంచాయితీలలో నెలకొన్నది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం చేసిన ఏర్పాట్లలో భాగంగా గ్రామాల వెలువల నిర్మించిన డంపింగ్ యార్డులు కారేపల్లి మండలంలోని కొన్ని గ్రామాలలో కేవలం అలంకార ప్రాయంగా మాత్రమే మారిపోయి ఉన్నాయి. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ కోసం హరితహారం మొక్కల సంరక్షణ కోసం గ్రామ పంచాయితీలకు విధిగా ట్రాక్టర్లు, ట్యాంకర్లను ప్రభుత్వం అందజేసింది. గ్రామ పంచాయితీ నిబంధనల ప్రకారం ట్రాక్టర్ల ద్వారా రోజు గ్రామాలలోని చెత్తను డంపింగ్ యార్డుకు చేర వేయవలసి ఉంటుంది. కాని మండలంలోని కొన్ని గ్రామాలలో మాత్రం గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిదుల నిర్లక్ష్యం మూలంగా పారిపుధ్య పడకేసి, గ్రామాల్లోని చెత్త ఎక్కడికక్కడ కుప్పలు రువ్వలుగా పేరుకుపోయింది. చెత్త ఎత్తడానికి ట్రాక్టర్లు రాకపోవడంతో గ్రామాల్లోని ప్రజలు తమ ఇండ్లలోని చేత్తను గ్రామ కూడలి వద్దనో, లేదా గ్రామ సమీపంలోని కాల్వలలోనో పోస్తున్నారు. విషయమై గ్రామ పంచాయితీల నిర్వహణకు బిల్లులు రావడం లేదని, దాంతో పంచాయతీ ట్రాక్టర్లతో పనిచేయడం కష్టంగా ఉందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురిగిన కూరగాయలు, వృధాగా అయిన చికెన్ లాంటి వ్యార్ధాలను, చెత్త పదార్థాలను, గ్రామ సమీపంలోని ఇళ్ళ పారవేస్తుండడంతో, వర్షం కురిసినప్పుడు వద్ద ముగిరిపోయి, సమీపంలో ఉన్న ఇళ్ళ వారికి దుర్వాసన రావడంతో పాటు, అక్కడ మురుగునీరు చేరడంతో అందులో దోమలు వంటి వ్యాధులను కలుగజేస్తున్నాయి. గ్రామాలలోని చెత్త చెదారాలను, వ్యర్థాలను డంపింగ్ యార్డ్ లో పడవేయాల్సిన పంచాయితీ ట్రాక్టర్లు, నిర్వహణ సరిగా లేక పని చేయకపోవడంతో గ్రామాలలో చెత్త పేరుకుంటా పోతుంది. ఇది ఇలాగే కొనసాగితే రానున్న వర్షాకాలంలో సమస్య మరింత జటిలమై, గ్రామాలలోనిన ప్రజలు అనేక రోగాల బారిన పడే అవకాశం ఉంది. అలా జరగకుండా ఉండాలంటే గ్రామాలలోని చెత్తను. వ్యర్థాలను ఏ రోజు కా రోజు గ్రామ పంచాయితీ ట్రాక్టర్ల ద్వారా డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉంటుందని వలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా ఉండాలంటే తాము శ్రద్ధగా పని చేయాలంటే అధికారులు ఇప్పటికైనా స్పందించి తమకు రావల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని సర్పంచులు కోరుతున్నారు.

# దివ్యాంగులకు అండగా లయన్స్‌క్లబ్





**వైరా,డిసెంబర్15,(ప్రభాతవార్త):** లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా దివ్యాంగులకు పేద ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు అన్నారు. దివ్యాంగులకు వారి అవసరాలకు అనుగుణంగా వసతులు కల్పించినట్లయితే వారి జీవనాన్ని వారు పోషించుకోగలుగుతారని, ఇతరులకు సహాయం చేస్తారని లయన్స్‌క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత బస్సు పాస్‌లు, వారి జీవనోపాధికి అవసరమైన వివిధ సామాగ్రి సమకూర్చుతున్నామని ఆయన తెలియజేశారు. స్థానిక కొమిరిశెట్టి శ్రీధర్, పుష్పావతి దంపతుల కుమార్తె సింధుజ, అల్లుడు జవ్వాజి కృష్ణతేజ పెళ్లిరోజు పురస్కరించుకొని జింకలగూడెంకు చెందిన షేక్ లాల్‌బి అనే దివ్యాంగులకు పలువురిని ప్రాధేయపడినప్పటికిని ట్రైసైకిల్ లభించకపోవడంతో లయన్స్‌క్లబ్ వైరా వారిని సంప్రదించగా క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ధాతల సహాయంతో వెంటనే ఆమెకు మూడు చక్రాల ట్రైసైకిల్‌ను అందించారు. గతంలో కూడా ఇదే గ్రామానికి చెందిన ఇద్దరు దివ్యాంగులకు ట్రైసైకిల్, వీల్‌చైర్‌ని లయన్స్‌క్లబ్ వైరా ద్వారా అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కొమిరిశెట్టి శ్రీధర్, పుష్పావతి, 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి సీతారాములు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కొల్లా రాంబాబు, కట్ల సురేష్, శీలం పిచ్చిరెడ్డి, జి.రామకృష్ణ, బి.పుల్లారావు, నాళ్ళ గంగాధర్, వసంత, గంజి ఉపేందర్, జింకలగూడెం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నాయకులు

**జనగామ టౌన్, డిసెంబరు 15 (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల నియంతృత్వ రాచరిక పాలనను తెలంగాణ ప్రజలు ఓడించి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావడాన్ని చూసి భరించలేక బీఆర్ఎస్ నాయకులు తమ అవినీతి ఎక్కడ బయట పడుతుందోనని భయపడుతూ పదిరోజులు కూడా నిండని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని తెలంగాణ ప్రజలే కాకుండా సీపీఐ రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జనగామలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో పాతూరి సుగుణమ్మ అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా సమితి సమావేశంలో ముఖ్య అతిథిగా కామ్రేడ్ తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అప్పుల కుప్పలో ముంచడమే కాకుండా అవినీతిలో నిండా మునిగినటువంటి బీఆర్ఎస్ నాయకులు నేడు విమర్శించడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కనిపించకుండా రహస్యంగా జీవితాన్ని గడుపుతూ ఎవ్వరికి అపాయింట్‌మెంట్ ఇవ్వకుండా ఒక రాచరిక పాలన నడిపినటువంటి నియంతృత్వ బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలు కాంగ్రెస్‌పార్టీని దాని మిత్రపక్షమైన సీపీఐని నమ్మి సంపూర్ణ మెజార్టీతో గెలిపించారన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, సీపీఐ చెప్పింది నిజమని నిరూపించే విధంగా బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ కలిసి కాంగ్రెస్‌పార్టీని చీల్చి అధికారంలోకి వస్తామని చెప్పడం బీఆర్ఎస్ పార్టీ దివాళాకోరు తనానికి నిదర్శనం అన్నారు. కుట్రలు, కుతంత్రాలకు బీఆర్ఎస్ పార్టీ పాల్పడితే ఈ రాష్ట్ర ప్రజలు తిరిగి బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్తారని హెచ్చరించారు.




## పెద్దమ్మ తల్లి దేవాలయానికి ఆరువేలు వితరణ



**కారేపలి, డిసెంబర్ 15, (ప్రభాతవార్త) :** కారేపల్లిలోని పెద్దమ్మ తల్లి దేవాలయానికి ఆరువేల రూపాయలను వితరణగా శుక్రవారం నేదునూరి విటల్ దంపతులు అందజేశారు. కారేపల్లి లోనే శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయాన్ని సందర్శించిన నేదునూరి విటల్ దంపతులకు పూజారి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూజారి ప్రత్యేక పూజలు చేసారు. పెద్దమ్మ తల్లి అమ్మవారికి పసుపు, కుంకుమ, సారతో పాటుగా 6000 రూపాయలను అందజేశారు. అమ్మ వారి నిత్య పూజల్లో భాగంగా భక్తుల సౌకర్యాల దృశ్య ఆరు వేల రూపాయలు వితరణ అందజేయడం జరిగిందని, దేవాలయాలు ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలకు నిలయాలని, వాటిని అభివృద్ధి చేసుకోవ డంలో గ్రామస్తులుఎల్లప్పుడూముందుండాలని విటల్ దంపతులు అన్నారు.

## యశస్వినిరెడ్డి గెలుపుతో దుర్గామాతకు మొక్కులు చెల్లించిన కాంగ్రెస్ శ్రేణులు



**దేవరుప్పుల, డిసెంబరు 15 (ప్రభాతవార్త) :** దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి గెలుపును కోరుతూ గత నెలలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అందులో భాగంగా భారీ మెజార్టీతో యశస్వినిరెడ్డి గెలుపొందగా ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం దుర్గామాత అమ్మవారికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తిగౌడ్, గ్రామ సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్, గ్రామపార్టీ అధ్యక్షుడు వరికెల రతన్, చీమల బీరయ్య తదితర నాయకులు తమ మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన గణేష్, మండల యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి, మాజీ బీసీసెల్ అధ్యక్షుడు కాడబోయిన వెంకన్న, బస్వ సోమన్న, ప్రవీణ్, జహంగీర్, ఎలుకపల్లి నాగరాజు, కాంటరి హరీష్, రెడ్డిరాజుల యాకన్న, చింత శ్రీకాంత్, భాస్కర్, నిమ్మల గణేష్, తొలుపునూరి వెంకటయ్య, మానసపల్లి సాత్విక్, గ్రామ యూత్ అధ్యక్షుడు పైండ్ల అనిల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి సేంద్రీయ ఎరువులు వాడాలి

**తరిగొప్పుల, డిసెంబరు 15 (ప్రభాతవార్త) :** మనోస్ యూనిదాస్ లోడి సాంఘిక సేవాసంస్థ ఆధ్వర్యంలో మాన్సింగ్ తండా గ్రామంలో రైతులకు మహిళలకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. సంస్థ డైరెక్టర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ లోడిసంస్థ పంపిణీచేసినతన్న బీర, బెండ, కాకర, బుడుమ, గోరుచిక్కుడు కూరగా యల విత్తనాలను రైతులు తమ వ్యవసాయ భూములలో పదినుంచి ఇరవై గుంటల వరకు వేసుకుని వాటికి సేంద్రీయ ఎరువులైన వర్మికంపోస్టు, జీవామృతం పెంట, వేపనూనె, లాంటివి వాడుకుని పంట పండించు కోవాలని, రసాయన ఎరువులు పూర్తిగా తగ్గించి సేంద్రీయ ఎరువులతో పండించిన కూరగాయలు తినడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.

# మహాలక్ష్మి, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై అవగాహన



కల్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాలననుసరించి కల్లూరు మండల ఉషోదయ మండల మహిళా సమాఖ్య స్త్రీ శక్తి భవనం సెర్ప్ డిఆర్‌డిఏ నుండి మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు సర్వీస్ పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలపై గ్రామ దీపికలకు, గ్రామ సమాఖ్యలకు తహాశీల్దార్ సాంబశివుడు శుక్రవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో తహాశీల్దార్ కె. సాంబశివుడు, ఎంపిడిఓ బి. రవికుమార్, ఏపిఎం వెంకట రామారావు పాల్గొని పథకాలను వివరించారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల వారు మహిళలకు కల్పించిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఏదేనీ గుర్తింపు కార్డు ద్వారా 0 (జీరో) టిక్కెట్ ద్వారా ఎక్కడికైనా ప్రయాణించవచ్చన్నారు. ఈ సమావేశంలో ఆర్టిసి అధికారి ఆనందరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు ఈ పథకాల వలన ప్రయాణ ఖర్చులు తగ్గుతాయన్నారు. మెరుగైన జీవనం వారి కుటుంబాల్లో ఆర్థిక సుస్థిరత ఏర్పడుతుందన్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న వృత్తుల మహిళల వారికి చదువుకునే వారికి మరింత ఉపయోగం మెరుగుపరచుకుని ఆర్థిక పురోగతి, వైద్య సదుపాయం అందరికీ అందుబాటులోఉంటుందన్నారు. అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పేదలకు, నిరుపేదలకు వరం లాంటిదని, వైద్య ఖర్చులు పెట్టుకోలేని వారికి ప్రభుత్వం ఈ పథకం ద్వారా భరోసా కల్పించిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి తెల్ల కార్డు కుటుంబానికి రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబిఓ ఆడిటర్ జనార్ధన్, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు పి. వెంకటేశ్వర్లు, సిహెచ్. శ్యామల, టి. రాజ్యలక్ష్మి, షేక్ ఫాతిమా, వెంకట్రావమ్మ, ఎస్తేరు, ఆనందకుమారి, గాలం రాధా రుక్మిణి, అపర్ణ, లక్ష్మి, మండలంలోని గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త ఓటర్ల జాబితాను రూపొందించండి



కల్లూరు, డిసెంబర్ 15, ప్రభాతవార్త

కొత్త ఓటర్లతో జాబితాను రూపొందించాలని ఆర్డిఓ అశోక్ చక్రవర్తి తహాశీల్దార్‌లను ఆదేశించారు. శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండల తహాశీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ది. 1.1.2024 నాటికి 18 సంవత్సరాలు నిండుతున్న యువతీ యువకులకు చేర్పులు, మార్పులు జనవరి 6వ తేది నుండి 22వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో కాని, బిఎల్ఓల ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చని, ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా ప్రకటించబడుతుందని పేర్కొన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాలు, పాత పోలింగ్ కేంద్రాల చేర్పులకు, మార్పులకు, అభ్యంతరాలకు కూడా అవకాశం ఉందని, ఆయా గ్రామాల ప్రజలు, ప్రముఖులు దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఈ ముసాయిదా సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కల్లూరు ఆర్డిఓ రెవిన్యూ డివిజన్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఏఓ శ్రీనివాసరావు, కల్లూరు తహాశీల్దార్ పులి సాంబశివుడు, సత్తుపల్లి తహాశీల్దార్ యోగేశ్వరరావు, పెనుబల్లి తహాశీల్దార్ ప్రతాప్, వేంసూరు తహాశీల్దార్ రాజు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించండి : ఎమ్మెల్యే రాగమయి





సత్తుపల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త:

ఖమ్మంజిల్లా రైతాంగానికి గత ప్రభుత్వం నిర్మించతపెట్టిన సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. హైదాబాదులోని సెక్రటేరియట్‌లో ఖమ్మం, నల్గొండ జిల్లాకు సంబంధించిన ఇరిగేషన్‌పై ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతోపాటు పై రెండు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు శుక్రవారం జరిగిన చర్చలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని యాతాలకుంట గ్రామానికి చెందిన రైతులు సీతారామ ప్రాజెక్ట ద్వారా భూముల కోల్పోయ్యారు. వీరికి పరిహారం వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులను కోరారు. గతంలో ఈ ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన కొన్ని గ్రామాలైన బుగ్గపాడు, రుద్రాక్షపల్లి రైతులకు గతంలో నష్ట పరిహారం చెల్లించారని, ఈ గ్రామానికి చెందిన రైతులకు చెల్లించాల్సి న నష్ట పరిహారం పెండింగ్‌లో ఉందని, వెంటనే చెల్లించాలని మంత్రులు ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే కోరిక మేరకు భూములు కోల్పోయిన పై గ్రామాలకు చెందిన వారికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్‌శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే డా. రాఘమయిదయానంద్ పత్రికలకు తెలిపారు.

### స్పీకర్‌ను కలిసిన ఎమ్మెల్యే :

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా నూతనంగా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్‌ను సత్తుపల్లి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ శుక్రవారం మర్యాధపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# పోస్టల్ సిబ్బంది సమస్యలు పరిష్కరించండి

సత్తుపల్లి, డిసెంబర్ 15,ప్రభాతవార్త:

పోస్టల్‌శాఖలో పనిచేస్తున్న గ్రామీణ గ్రామీణ డాక్ సేవక్ సిబ్బంది నిరవదిక సమ్మె శుక్రవారం ఐదవ రోజుకు చేరుకుంది. దేశ వ్యాప్తంగా గ్రామీణ డాక్ సేవక్ జాతీయ యూనియన్ గ్రామీణ డాక్ సేవక్ (జిడిఎస్)సిబ్బంది దేశ వ్యాప్తంగా చేసే సమ్మె ఐదవ రోజు విజయవంతమైంది. 8 గంటల పని మరియు తమ డిమాండ్స్ పరిష్కరించాలని శుక్రవారం సీపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో పోస్టల్ సిబ్బంది సత్తుపల్లి పోస్టాఫీస్ నుండి తహాసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి దిగువ తెలిపిన డిమాండ్స్‌ను వినతపత్రం ద్వారా తహాసీల్దార్ యోగేశ్వరరావుకుఅందజేశారు. 8 గంటల పని మరియు పెన్షన్‌తో సహ అన్ని ప్రయోజనాలు మంజూరు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజ్ రూ. 5 లక్షల వరకు పెంచాలని, బిజినెస్ టార్గెట్‌ల పేరుతో జిడి ఎస్ లను వేధించే అన్ని పద్దతులను ఆపేయాలని తదితర డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహాసీల్దార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జి. కృష్ణ ప్రసాద్,ఎం.వెంకటేశ్వరరావు, మల్లేశ్వరరావు, పోలారావు, వీరేశ్వరరావు,కె.కాంతారావు, పాల్గొన్నారు.






## తండ్రీ కొడుకులను పరామర్శించిన నాయకులు



పెనుబల్లి, డిసెంబర్ 15, ప్రభాతవార్త

ఆత్మహత్యకు పాల్పడి కల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని వియం. బంజర్, సోమ్లా నాయక్ తండాకు చెందిన తండ్రీ కొడుకులు బానోతు మీటు, బానోతు కృష్ణలను ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు దశరథ్ నాయక్ శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులకు ఎల్‌హెచ్‌పిఎస్ అండగా ఉంటుందని లంబాడీ హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కెలోట్ కృష్ణ నాయక్, గుగులోతు కృష్ణ నాయక్, నందా నాయక్, పందు నాయక్, భుక్యా రవి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు




తల్లాడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త


తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నారాయణపురం ఎస్సీ కాలనీ నందు ఉచిత డయాబెటిస్ (షుగర్) నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ 40 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించగా ఇద్దరు వ్యక్తులకు షుగర్ ఎక్కువగా ఉందని గుర్తించడం జరిగిందని, వారిని ప్రభుత్వాసుపత్రికి వెళ్ళి చికిత్స చేయించుకుని,మందులు వాడాలని తెలియజేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిసి మిట్టపల్లి నరసింహారావు, బండారు కృష్ణారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తల్లాడ, డిసెంబర్ 15, ప్రభాతవార్త

తల్లాడ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 12.00ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఈఈ రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోగల అన్ని గ్రామాలకు, పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, కావున వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ముస్తాబైన కొత్త లింగాల అద్భుత బాల యేసు దేవాలయం




*కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*
ఇల్లందు, ఖమ్మం ప్రధాన రహదారిలోని కామేపల్లి మండలం కొత్త లింగాల అద్భుత బాలయేసు దేవాలయం ముస్తాబైంది. శనివారం దేవాలయం 14వ, వార్షికోత్సవ వేడుకలను సాంప్రదాయబద్ధంగా




భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న నేపథ్యంలో ఆలయాన్ని అన్ని రంగాల్లో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. మహోత్సవ వేడుకల్లో విచారణ గురువులు పాల్గొని వేడుకల విశిష్టతను వివరించి క్రీస్తు సందేశాన్ని ఇచ్చి చైతన్య పరుస్తారని కొత్త లింగాల విచారణ గురువులు రెవ.ఫా. పి.ఎస్.మారియో శుక్రవారం తెలిపారు. క్రైస్తవ సోదరులు, సంఘ పెద్దలు, సంఘస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్స వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. వేడుకలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసిన్నట్లు వెల్లడించారు.

## సింగరేణి ఎన్నికల్లో ఏఐటిటియుసిని గెలిపించండి

### ఎఐటియుసి నేతలు రాజ్ కుమార్, రంగయ్య



*సత్తుపల్లి, డిసెంబర్ 15,ప్రభాతవార్త:*
సింగరేణి వ్యాప్తంగా ఈనెల 27న జరుగుతున్న సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికల్లో సింగరేణిని కాపాడే శక్తి, సత్తా ఉన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ని నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆ సంఘం జనరల్ సెక్రటరీ కొరివి రాజ్ కుమార్, అడిషనల్ సెక్రటరీ మిరియాల రాజ్ కుమార్‌లు పిలుపునిచ్చారు. జేవీఆర్ , కిస్టారం ఓసీ, సమంతా కంపెనీల్లో జరిగిన ఫిట్ మీటింగ్‌లలో వారు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అన్ని సంస్థలలో అవినీతిని పెంచి పోషించిందని, దానికి అనుబంధంఆ ఉన్న టిబిజికెఎస్ సంఘం పైరవీల పేరుతో పబ్బం గడుపుకొని, కార్మిక చట్టాలను, కార్మిక హక్కులను సింగరేణి యాజమాన్యానికి తాకట్టు పెట్టారని వారు విమర్శించారు. దీంతో సింగరేణి సంస్థలో వేల కోట్ల రూపాయల దందా జరిగిందని, సిఎండి శ్రీధర్ సింగరేణి సొమ్మును రాష్ట్ర ప్రభుత్వానికి, కేసీఆర్‌కు దారదత్తం చేసి కార్మికులకు అన్యాయం చేశారని రాజ్ కుమార్, రంగయ్యలు ఆరోపించారు. రానున్న కాలంలో సింగరేణి సంస్థను కాపాడుకోవడం సింగరేణి కార్మికులు హక్కుల చట్టాలు కాపాడటం, చారిత్రక అవసరమని ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఏఐటియుసిని నక్షత్ర గుర్తుపై ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, ఏఐటియుసి నాయకులు నిమ్మటూరి రామకృష్ణ, సెంట్రల్ కమిటీ సభ్యులు స్వామి, బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్, ఉపాధ్యక్షులు ధార భీమయ్య, ఫిట్ కార్యదర్శులు నర్సింహారావు, కిషోర్; సమంత ఫిట్ కార్యదర్శి ప్రసాద్, సూర్య ప్రకాష్, కాగితం వెంకటేశ్వర్లు,బి,. సుధాకర్, సక్రు, చందు, మోతీలాల్,భరణి పలువురు పాల్గొనగా, వివిధ సంఘాల నుండి 50 మంది కార్మికులు ఏఐటియుసీలో చేరడం జరిగిందని వారికి కండువాలు కప్పి సాధరంగా ఆహ్వానించామని రాజ్ కుమార్ తెలిపారు.

## మంత్రికి యలగొండ స్వామి శుభాకాంక్షలు



*ముదిగొండ,డిసెంబర్ 15, ప్రభాతవార్త :*
నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఖమ్మం శాసనసభ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావుకు ముదిగొండ సొసైటీ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## డిప్యూటి సిఎం భట్టి, తుమ్మల, ఎమ్మెల్మేలను కలిసిన మల్లి బాబు యాదవ్



*కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*
ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ, చేనేత జౌళి, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, పినపాక



ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లులను హైదరాబాదులోని వారి కార్యాలయాలలో కలిసి పదవీ బాధ్యతలు స్వీకరించినందుకు వారిని ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో జిల్లాకు ప్రాధాన్యతనిచ్చి మంత్రివర్గంలో ప్రధాన శాఖలు కేటాయించడం చాలా ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాగదాని పుల్లారావు, గంగదేవుల లోకేష్ యాదవ్, కమర్తపు మురళి, నాగ సీతారాములు, తోటకూరి శివయ్య, షేక్ ఫత్తే మహమ్మద్, వడ్డమూడి దుర్గాప్రసాద్, మూల మధుకర్ రెడ్డి, భూక్య ప్రవీణ్, ప్రభాకర్ యదవ్ పాల్గొన్నారు.

## కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయం హుండీ లెక్కింపు

*కామేపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయం హుండీలను ఖమ్మం దేవాదాయ పరిశీలకురాలు ఆర్.సమత పర్యవేక్షణలో శుక్రవారం ఆలయ నిర్వహణ అధికారి నల్లమోతు శేషయ్య, చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావుల సమక్షంలో లెక్కించటం జరిగింది. రూ.24,228 రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ బడాటి వర ప్రసాద్, పూజారి బాచిమంచి పుల్లయ్య శర్మ, అర్చకులు మోహన కృష్ణ, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ హస్పిటల్‌లో గర్బిణీల ప్రసవాలు జరిపించండి

### -డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మాలతి వెల్లడి



*నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*
ప్రభుత్వ హస్పిటల్ లోనే గర్బిణీల ప్రసవాలను జరిగే విధంగా వైద్య సిబ్బంది కృషి చేయాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ మాలతి వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ ఆరోగ్య



కేంద్రంను ఆమె సందర్శించారు. ఇక్కడి ప్రభుత్వ హస్పిటల్ నందు ఒకే రోజు నలుగురు గర్బిణీ మహిళలు ప్రసవాలు జరగటంతో తల్లి, బిడ్డల ఆరోగ్య పరిస్దితి గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. పుట్టిన నలుగురు పిల్లలకు జీరో డోస్ వ్యాక్సినేషన్ ఇచ్చారు. గర్బిణీలకు కిట్లను అందచేసారు. హస్పిటల్‌లో నలుగురు గర్బిణీలకు డెలివరీలు చేసిన సిస్టర్స్ ఎల్.అనురాధ, కే.జ్యోతి, మార్తమ్మలను డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మాలతి శాలువలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే.రాజేష్, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రవణ్‌కుమార్, సిహెచ్‌వో చావ దుర్గ, హెచ్‌ఇవో వీరన్న, సిస్టర్ కల్పన ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పైనంపల్లిలో రెండు డెంగ్యూ కేసులు నమోదు

### -పైనంపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు



*నేలకొండపల్లి, డిసెంబర్ 15 ప్రభాతవార్త:*
డెంగ్యూ జ్వరాలు ప్రభలకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ మాలతి వైద్యాధికారులను ఆధేశించారు. పైనంపల్లి గ్రామంలో రెండు డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు కావడంతో వైద్యశాఖ అప్రమత్తమైంది. దీంతో నేలకొండపల్లి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిభిరంను నిర్వహించారు. ఈ వైద్య శిభిరంను డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ మాలతి సందర్శించారు. గ్రామంలోని ప్రతి బజారుకు ఆమె వెళ్ళి పరిసరాలను పరిశీలించారు. గ్రామంలో మూడు రోజుల పాటు వైద్య శిభిరంను నిర్వహించాలని ఆమె చెప్పారు. డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె చెప్పారు. జ్వరంతో ఉన్న రోగులను ఆమె పరామర్శించారు. గ్రామంలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎంపిఒ శివ, హెచ్‌ఇవో వీరన్న, ఎమ్మెల్‌హెచ్‌పి ఉమామహేశ్వరి, సూపర్‌వైజర్ ఏడుకొండలు, ఏఎన్ఎంలు, ఆశలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల బాధ్యతల స్వీకరణ

**-రాష్ట్రంలో ఐదు పామాయిల్ పరిశ్రమల స్థాపనపై మంత్రి తుమ్మల తొలి సంతకం**

**-110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించేలా రెండో సంతకం**

**-సహకార వ్యవస్థను పూర్తిగా కంప్యూటరీకరణ చేసేందుకు మూడో సంతకం**

**-సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం, ప్రభాతవార్త**

రాష్ట్రంలో పామాయిల్ సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, అయిల్ పామ్ సాగు రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతాంగం అయిల్‌పామ్ సాగువైపు మొగ్గు చూపేందుకు అధికార యంత్రాంగం దిశా నిర్ధేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖల మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజే తుమ్మల నాగేశ్వరరావు మూడు కీలక దస్త్రాలపై సంతకాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొత్తం 5 అయిల్‌పామ్ పరిశ్రమలు నెలకొల్పే దస్త్రంపై మంత్రి తొలి సంతకం చేశారు. రూ.1050కోట్లతో 5పామాయిల్ పరిశ్రమలు స్థాపించే ఫైలుపై మంత్రి తొలి సంతకం చేశారు. రాష్ట్రంలోని 110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేలా రూ.407కోట్లతో సాంకేతిక పరిజ్ఞానంతో రైతు వేదికల్ని తీర్చిదిద్దేందుకు రెండో సంతకం చేశారు. ఈ రైతు వేదికల్లో రైతులకు పంటల సాగులో అత్యాధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తతో రైతులకు తరచూ అవగాహన సదస్సులు నిర్వహించేందుకు వీలుగా రైతు వేదికల్ని తీర్చిదిద్దుతామన్నారు. సహకార వ్యవస్థలో పారదర్శకమైన పాలన అందించేందుకు గాను వివిధ విభాగాలను పూర్తిగా కంప్యూటరీకరణ చేసేందుకు అవసరమైన చర్యల కోసం మంత్రి మూడో దస్త్రంపై సంతకం చేశారు. రాష్ట్రంలోని సహకార కమిషనర్, రిజిస్ట్రార్ ఆఫ్ కో ఆపరేటివ్ సొసైటీలతో పాటు జిల్లా సహకార కార్యాలయాల్లో అన్ని రకాల కార్యకలాపాలను కంప్యూటరీకరించాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా గద్వాలకు చెందిన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జగన్నాథ్ కుమారుడు అశిష్‌కుమార్‌కు కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పిస్తూ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులతో తుమ్మల మాట్లాడుతూ.. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో ఏడాదికి ఒకటి చొప్పున పామాయిల్ పరిశ్రమలను అయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నెల కొల్పుతుందన్నారు. పామాయిల్ సాగు విస్తరణకు అయిల్‌పామ్ ప్రాసెసింగ్ మిల్లుల స్థాపన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణలో అయిల్‌పామ్ సాగుకు విస్త్రత అవకాశాలు ఉన్నాయని మంత్రి తుమ్మల అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంట సాగుకు అనుకూలంగా ఉన్నాయన్నారు. పామాయిల్ సాగు రైతు మూలధన పెట్టుబడి పెంచుతుందన్నారు. ఉపాధి కల్పన పెంచడంతో పాటు దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోకుండా తెగుళ్ల దాడుల ప్రమాదాలను తగ్గించడం వంటివి పామాయిల్ సాగులోనే సాధ్యమవుతుందన్నారు. సుమారు 25 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వరకు దిగుబడినిచ్చే దీర్ఘకాలిక పంటగా రైతుకు స్థిరమైన ఆదాయం ఇస్తుందన్నారు. ముడి పామాయిల్ శుద్ధి చేసిన నూనెల ఉత్పత్తి రాష్ట్రానికి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పన్ను ప్రయోజనాలు అందిస్తుందని పేర్కొన్నారు. పామాయిల్ ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుతో రైతులకు ఎల్లవేళలా మార్కెట్ అందుబాటులోకి వస్తుందని, తద్వారా రైతుకు దక్కాల్సిన సాగుతో రైతులు ఎకరాలకు రూ.లక్ష ఆదాయం సమకూరుస్తుందన్నారు. ఇంకా అంతరపంటలతో ఆదనపు ఆదాయం లభిస్తుందన్నారు. పరిశ్రమల స్థాపనతో ప్రతీ జిల్లాలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధజ సృష్టించవచ్చున్నారు. టీఎస్ అయిల్ ఫెడ్ 2023-24 నుంచి ఏటా 40 వేల ఎకరాల విస్తీర్ణం పెంచేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. పామాయిల్ సాగు రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని, రైతాంగం అయిల్‌పామ్ సాగువైపు మొగ్గు చూపేందుకు అధికార యంత్రాంగం దిశానిర్ధేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు.



## క్రీడాస్ఫూర్తిని చాటాలి

**క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మం,డిసెంబర్ 15, ప్రభాతవార్త ః**

క్రీడాస్ఫూర్తిని చాటాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో 18వ సిఎస్‌ఏ గుంటూరు ప్రావిన్స్ క్రీడా పోటీలను పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో ఒక్కరిదే విజయమని, అయినన ప్రతి ఒక్కరూ గెలవాలని పట్టుదలతో ఆడుతారని అన్నారు. క్రీడలతో శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ధృఢత్వం కలుగుతుందన్నారు. క్రీడలతో సఖ్యత పెరుగుతుందని, టీమ్ స్పిరిట్ అలవడుతుందిన ఆయన అన్నారు. క్రీడల్లో పాల్గొంటున్న బాల బాలికలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.అందకు ముందు బాలబాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, సిఎస్‌ఏ, హైదరాబాద్ సీనియర్ జనరల్ రెవ. వట్టి జపమాల, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ భారతి రాణి, రెవ.ఫాదర్ లాజర్, టి. జూవిత, ఎస్. ఉషారాణి, డా. షౌరులు ఉడువల, కె. మరియు సుందరి, ఎన్. నక్షత్ర తదితరులు పాల్గొన్నారు.

# మార్చి నెలలో కళా ప్రదర్శనలు



**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

మార్చి నెల 3,4,5 తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్న మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభలలో కళాకారులు నృత్యాలు, డప్పు డాన్సు, కోలాటం, గు స్సాడి, బంజారా, కోయ డాన్సులు, మహిళల కోలాట బృందాలు ప్రదర్శిస్తారని, అందుకోసం శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఖమ్మం జిల్లా కార్యదర్శి గడ్డం లక్ష్మణ్ తెలిపారు. శుక్రవారం ఖమ్మంలో రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కార్యవర్గ సమావేశం యోగానంద అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గడ్డం లక్ష్మయ్య మాట్లాడుతూ.. ప్రజాకళారూపాలు తగ్గిపోతున్నాయని, ప్రజా కలలను వ్యాపార పరంగా మలుచుకుని, పాలకవర్గాలు తమ ప్రయోజనాలను నెరవేర్చుకుంటున్నారని, ఇది కష్టజీవులకు, కార్మికులకు తీవ్ర నష్టకరమైనదని అన్నారు. అరుణోదయ కళాకారులు ప్రజల, కష్టజీవులపై జరుగుతన్న దోపిడీ, అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాలను వ్యతిరేకిస్తూ, మహిళలపై జరుగుతున్న అగాయిత్యాలు, అత్యా చారాలను నిరసిస్తూ ప్రజాసంస్కృతిని పరిరక్షించుట కొరకు కళారూపాలను రూపొం దించి ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆయ న కోరారు. దేశంలో చారిత్రాత్మకంగా మూడు విప్లవ పార్టీలు పిసిసి సిపిఐ ఎంఎల్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా, సిపిఐ ఎంఎల్ రెవల్యూ షనరీ ఇనిషియేటివ్‌లు ఐక్యమవుతుంది చారిత్రక సందర్భం అని ఆయన అన్నారు. మార్చి 3 తేదీన 25 వేల మంది ప్రజలతోటి ఖమ్మంలో భారీ ప్రదర్శన బహిరంగ సభలో నిర్వహి స్తున్నామని, పాల్గొనే ప్రజలందరూ కూడా ఎర్ర దుస్తులు, రెడ్ షర్ట్స్, ఎర్ర చీరెలు ధరించాలని ఆయన పిలుపునిచ్చారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
వేంసూరు,
ఏన్కూరు
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364